తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | గురువారం-21- ఆగస్టు - 2025 | సంపుటి : 3 | సంచిక : 86 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# నగరంలో కేబుల్ వైర్లు కట్

- రామంతాపూర్ ఘటనపై విద్యుత్ శాఖ కఠిన నిర్ణయం
- గ్రేటర్ పరిధిలో కేబుల్ వైర్ల తొలగింపు స్పెషల్ డ్రైవ్
- స్తంభాలపై వేలాది కేబుల్, ఫైబర్ వైర్లు తొలగింపు
- ఇంటర్నెట్, టీవీ సేవలకు తీవ్ర అంతరాయం
- గణేష్ నిమజ్జనం నాటికి కేబుళ్లు తొలగించాలన్న ఆదేశాలు
- అండర్ గ్రౌండ్ కేబుల్స్ ఏర్పాటును వేగవంతం చేయాలని నిర్ణయం
- కేబుల్ ఆపరేటర్లు, ఫైబర్ సంస్థల ఆందోళన

2లో

## ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళనతో
# తెలంగాణ ప్రగతి




- 2047 నాటికి ఆర్థిక శక్తిగా తెలంగాణ
- సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి లక్ష్యాలు
- ప్రభుత్వ కార్యాలయాల ఆధునికీకరణకు శంకుస్థాపన
- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు మెరుగైన వసతులు
- ప్రపంచ స్థాయి పోటీకి హైదరాబాద్ ప్రణాళికలు
- మూసీ నది పునరుజ్జీవనతో నైట్ ఎకానమీ

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచంతో పోటీ పడే విధంగా ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలని చెప్పారు. గచ్చిబౌలిలోని తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ సమీపంలో రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయ భవనంతో పాటు సమీకృత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల భవన సముదాయాలకు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భవన సముదాయాల నిర్మాణ సామగ్రిని పరిశీలించారు.

మిగతా 2లో



# మేడారం మహా జాతర నిర్వహణకు నిధులు మంజూరు

## రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు

హైదరాబాద్ : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.

వచ్చే ఏడాది జనవరిలో నిర్వహించబోయే మేడారం మహా జాతరకు ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడిరచారు. ఈ సందర్భంగా మంజూరు చేసిన నిధుల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లూ భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ లకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

## యూరియా ఇవ్వకపోతే
# తీవ్ర ఉద్యమమే..

- తేల్చి చెప్పిన హరీష్ రావు
- రుణమాఫీ, బోనస్ చెల్లింపులపై విమర్శలు
- రైతుల సమస్యలపై కాంగ్రెస్ నిర్లక్ష్యం ఆరోపణలు

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు నానా అవస్థలు పడుతున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. రైతులకు కంటి నిండా నిద్ర పట్టడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అగ్ర తాంబూలం ఇస్తే రేవంత్ ప్రభుత్వం అద:పాతాళానికి

మిగతా 2లో



# ఉప రాష్ట్రపతి ఎన్నికలు..

## 'మద్దతు'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేసిన కేటీఆర్

- ఉప రాష్ట్రపతి ఎన్నికపై బీఆర్ఎస్ వైఖరి స్పష్టీకరణ
- ఎన్‌డీఏ, ఇండియా కూటములకు బీఆర్ఎస్ దూరం
- ఢిల్లీ బాస్‌లు కాదు, తెలంగాణ ప్రజలే మా బాస్‌లు
- రేవంత్ రెడ్డి పెట్టిన అభ్యర్థిని వ్యతిరేకిస్తాం
- బీసీలపై ప్రేమ నోట్లోనే ఉందన్న కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్, బీజేపీ రెండూ తెలంగాణకు ద్రోహులే
- పార్టీగా చర్చించి తుది నిర్ణయం తీసుకుంటాం
- వ్యక్తిగత అభిప్రాయం వేరే, పార్టీ నిర్ణయం వేరే

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

ఉప రాష్ట్రపతి ఎన్నికల విషయంలో మీ పార్టీ స్టాండ్ ఏంటీ? అన్న ప్రశ్నలకు కేటీఆర్ సమాధానం ఇచ్చారు. వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక విషయంలో అటు ఎన్‌డీఏ, ఇటు ఇండియా తమ తమ అ అభ్యర్థులన్ని ప్రకటించాయి. కానీ, బీఆర్ఎస్ అనేది సర్వస్వతంత్రమైన పార్టీ. మాకు ఢిల్లీలో ఎవరూ బాస్‌లు లేరు. మాకు ఢిల్లీలో మాకు ఏ బాస్ లేదు. ఏ పార్టీ మా బాస్ కాదు. మా బాస్‌లు ఎవరైనా ఉన్నారంటే.. తెలంగాణ ప్రజలే తప్ప.. మాకు ఢిల్లీలో ఆజ్ఞాపించే, ఆదేశించేవారు ఎవరూ లేరు. మా పార్టీని ఇప్పటి వరకు సంప్రదించలేదు. ఈ కూటమి,



ఆ కూటమి ఎవరూ మమ్మల్ని సంప్రదించలేదు, మమ్మల్ని అడగలేదు. ఏం ఒక పార్టీగా కేవలం మీడియాలో చూసిందే తప్ప ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతుందని.. తమని సంప్రదించింది లేదు. ఇంకా టైమ్ ఉంది. సెప్టెంబర్ 9న ఎన్నిక కాబట్టి..

మిగతా 2లో



# నిండుకుండలా కిన్నెరసాని జలాశయం..

## రెండు గేట్లు ఎత్తి 10వేల క్యూసెక్కుల నీరు విడుదల

పాల్వంచ, (తెలంగాణ ముచ్చట్లు): ఎగువన భారీ వర్షా లకు వస్తున్న వరదతో పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయం నిండుకుండలా మారింది. పూర్తిస్థాయి నీటిమట్టం 407 అడుగులు కాగా.. మంగళవారం 404.60 అడుగులకు చేరింది. దీంతో రాత్రి రెండుగేట్లను ఎత్తి 10వేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదలచేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లతో మహబూబాబాద్, పాకాల కొత్తగూడ నుంచి గుండాల అటవీ ప్రాంతాల మీదుగా ఇల్లెందు,త్తగూడెం, టేకులపల్లి నుంచి భారీగా వరద జలాశయానికి చేరుతోంది. దీంతో అధికారులు డ్యాం వద్దనే ఉంటూ తక్షణచర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంత ప్రజలకు హెచ్చరికలను జారీచేశారు. గేట్లను ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రజలు వాగులు దాటవద్దని హెచ్చరికలు చేశారు. రైతులు పరివాహక ప్రాంతంలో నాట్లు, పొలం పనులకు వెళ్లవద్దని తెలిపారు. గేట్లనుఎత్తడంతో పాల్వంచ, బూర్గంపాడు మండల అధికారులు అప్రమత్తమయ్యారు.

## మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి
# నోటిఫికేషన్..

## రూ.3లక్షలకు దరఖాస్తు ఫీజు పెంపు..

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దరఖాస్తుల ఫీజు రూ.2లక్షల నుంచి రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. 2025 డిసెంబర్ నుంచి 2027 నవంబర్ వరకు రెండేళ్ల కోసం లైసెన్స్‌ల జారీ చేయనున్నట్లు పేర్కొంది. మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు కల్పించింది. గౌడ్స్‌కు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్లు వర్తిస్తాయని పేర్కొంది.

మిగతా 2లో





## గోదావరి జలాలు విడుదల చేయాలని
# రైతుల ధర్నా

- జనగామ–హుస్నాబాద్ రహదారిపై రైతుల ధర్నా
- కాలువల ద్వారా నీరు విడుదల చేయాలన్న డిమాండ్
- చెరువులు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలన్న విజ్ఞప్తి
- కరువు ప్రాంత రైతులపై ప్రభుత్వ నిర్లక్ష్యం ఆరోపణలు
- పోలీసుల జోక్యంతో ధర్నా విరమణ
- ఇరిగేషన్ అధికారులకు వినతిపత్రం సమర్పణ

జనగామ రూరల్, (తెలంగాణ ముచ్చట్లు) :

కరువు ప్రాంతమైన జనగామ నియోజకవర్గం నీళ్లు లేక, పంటలు సక్రమంగా పండగ ఉన్న పంటలు కాపాడుకోవడం కోసం కాలువలో ఉన్న గోదావరి జలాలు విడుదల చేయడానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని పలువురు రైతులు ఆరోపించారు. బుధవారం జనగామ మండలం వడ్లకొండ గ్రామ సమీపంలోని ఇరిగేషన్ కార్యాలయాన్ని గోదావరి జలాలు విడుదల చేయాలని రైతులు కార్యాలయాన్ని ముట్టడిరచారు. అనంతరం జనగామ హుస్నాబాద్ ప్రధాన రహదారిపై

మిగతా 2లో

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళనతో తెలంగాణ ప్రగతి




(మొదటి పేజీ తరువాయి)

అనంతరం 'ప్రజా పాలన - ప్రగతి బాట' సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ కార్యాలయాల ప్రక్షాళన, మూసీ పునరుజ్జీవం, మధ్య తరగతి ప్రజలకు రాజీవ్ స్వగృహ గృహ నిర్మాణం, నైట్ ఎకానమీని పెంచుతూ విశ్వనగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడానికి సంబంధించిన ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. "ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. హైదరాబాద్‌లో పెద్ద పెద్ద ఐటీ కంపెనీలున్నా ప్రభుత్వ కార్యాలయాలు సరిగా లేవు. ఏటా 15 వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూర్చే స్టాంపులు రిజిస్ట్రేషన్ శాఖకు ప్రజలు కోట్ల రూపాయల పన్నులు చెల్లిస్తున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చుతున్న వారు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు వస్తే వారిని ఏదో తప్పు చేసిన దోషుల్లా చూసే పరిస్థితి ఉంది. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఉంటే, సదుపాయాలు లేక దారుణంగా ఉన్నాయి. రాష్ట్రంలో 144 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సంవత్సరానికి 19 లక్షల డాక్యుమెంట్లు చేస్తున్నారు. ఈ కార్యాలయాల్లో వసతులు పెంచడం వల్ల ప్రభుత్వానికి ఆదాయమే కాకుండా గౌరవం కూడా పెరుగుతుంది. ప్రపంచంతో పోటీ పడే విధంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ కార్యాలయాలు రూపుదిద్దుకోవాలి. గచ్చిబౌలిలో 3 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వచ్చే రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి. కార్యాలయాలాల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి గంటల కొద్ది నిరీక్షించే పనిలేకుండా టైమ్ స్లాట్ ప్రకారం పనులు ప్రజలకు పనులు పూర్తి కావాలి.

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద అపర్ణగ్రూపు రూ.30 కోట్లతో ఈ కార్యాలయం నిర్మాణానికి ముందుకు రావడం పట్ల సంస్థ ఎండీ ఉదయ్‌కి మనస్ఫూర్తిగా అభినందనలు. మిగతా కార్యాలయాలను కూడా ఇదే స్ఫూర్తితో మంత్రులు చొరవ తీసుకుని పూర్తయ్యేలా చూడాలి. వచ్చే పదేళ్లలో ప్రపంచమంతా హైదరాబాద్ నగరాన్ని చూడటానికి వచ్చే విధంగా తీర్చిదిద్దుతాం. గత పాలకులు కొంత పరిమితితో కూడిన దృక్పథంతో ముందుకు వెళ్లారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మనం విశాల దృక్పథంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో అభివృద్ధిని అడ్డుకునే వారంతా శత్రువులే. అలాంటి వారిని నిలువరించాల్సిన బాధ్యత ప్రజలదే.

గడిచిన కొన్నేళ్లుగా రాష్ట్రంలో ఆగిపోయిన అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లయ్యే 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా రాష్ట్రం ఎదగాలని దార్శనికతతో ముందుకు వెళుతున్నాం. మూసీ ప్రక్షాళన, ఫ్యూచర్ సిటీ నిర్మాణం కొందమందికి ఇష్టం లేదు. ఒకనాడు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపడితే అదెందుకు. కార్లు ఉన్న వారికోసమా అని అవహేళన చేశారు. హైదరాబాద్ నీటి సమస్యతో గతంలో ఖాళీ కుండల ప్రదర్శనలు కనిపించేవి. తాగునీటి సమస్య పరిష్కారానికి కృష్ణా నదీ జలాలను తరలించగా, అవి కూడా సరిపోకపోవడంతో, గోదావరి, మంజీరా జలాలను తరలించడం జరిగింది. హైదరాబాద్ అభివృద్ధికి చేయాల్సింది ఇంకా చాలా ఉంది. అందుకే మన టార్గెట్ బెంగుళూరు, చెన్నై, ఢిల్లీ నగరాలతో కాదు. న్యూయార్క్, సింగపూర్, టోక్యో నగరాలతో పోటీ పడదలచుకున్నాం. అందుకు మనకు చేతనవుతుంది. మన దగ్గర సాంకేతిక నైపుణ్యం ఉంది. కావలసింది చిత్తశుద్ధి మాత్రమే.

మిగతా రాష్ట్రంలో సబర్మతీ, యమునా, గంగా నదులను ప్రక్షాళన చేస్తున్నప్పుడు హైదరాబాద్ నగర ప్రతిష్టను పెంచే మూసీ నది ప్రక్షాళన చేపడితే ఎందుకు అడ్డుపడుతున్నారు. ఓల్డ్ సిటీ కాదు ఒరిజినల్ సిటీ. దాన్ని గోల్డ్ సిటీగా మార్చాలి. మూసీని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని పెంచాలని అనుకుంటున్నాం. ఆ ప్రాంతంలో వ్యాపారాలు వృద్ధి చెందాలి. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అలాగే సాయంత్రం 6 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు వ్యాపారాలు సాగేలా నైట్ ఎకానమీని వృద్ధి చేయాలి. నైట్ ఎకానమీ వృద్ధి సాధించాలంటే ఎలివేటెడ్ కారిడార్ రావాలి. 20 టీఎంసీల గోదావరి జలాలను తరలించి 365 రోజుల పాటు మూసీలో నీరు ఉండే విధంగా రివర్ ఫ్రంట్ ను అభివృద్ధి చేసి, ఆర్థికంగా తెలంగాణ ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. నగరాల్లో మధ్య తరగతికి రాజీవ్ స్వగృహ ద్వారా సరసమైన ధరలకు ఇళ్లు కట్టుకోవడానికి వీలు కల్పించాలి. అందుకు మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి ప్రణాళికలు రూపొందించాలి. మధ్య తరగతి గురించి ఆలోచన చేయాలి. వారికి సొంతింటి కల నెరవేరాలంటే నగరం విస్తరణ ఇవసరం. మెట్రో, రీజినల్ రోడ్డు, మూసీ ప్రక్షాళన వంటివి జరగాలి. ఎంతో పేరు ప్రఖ్యాతులు సాధిస్తున్న తరుణంలో హైదరాబాద్ నగరాన్ని మురికి కూపంగా, చెత్త చెదారం పేరుకుపోయిన నగరంగా, నిత్యం ట్రాఫిక్ జామ్ సమస్యలతో అలాగే వదిలేయడానికి వీలులేదు. ఒక గొప్ప విశ్వనగరంగా రూపుదిద్దుకోవాలి.." అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.





# నగరంలో కేబుల్ వైర్లు కట్

హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రామంతాపూర్ ఘటనతో.. విద్యుత్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రేటర్ పరిధిలో యమపాశాలుగా మారిన ఇంటర్నెట్, టీవీ కేబుళ్లను తొలగిస్తున్నారు. కేబుల్ వైర్ల తొలగింపుపై నగరంలో పది రోజులపాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కరెంట్ స్తంభాలపై టీవీ కేబుల్ వైర్లు, ఫైబర్ నెట్‌వర్క్ వైర్లు అడ్డగోలుగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి స్తంభాలపై ఉన్న వైర్లను తొలగిస్తున్నారు అధికారులు. నిన్నటి నుంచి విద్యుత్ స్తంభాలపై ఉన్న వేలాది కేబుల్ వైర్లను, ఫైబర్ నెట్‌వర్క్ వైర్లను తొలగిస్తున్నట్లు చెప్పారు. దీంతో కేబుల్, ఇంటర్నెట్ సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. హైదరాబాద్‌లో గణేష్ నిమజ్జనం నాటికి కేబుల్స్ తొలగించాలని విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎప్పటికప్పుడు విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఈ మేరకు సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ ఏర్పాటును వేగవంతం చేయాలని విద్యుత్ శాఖకు తెలంగాణ సర్కార్ ఆదేశించింది. కేబుళ్ల తొలగింపు కేబుల్ ఆపరేటర్లు, ఫైబర్ నెట్ సంస్థ యజమానులు ఆందోళనకు దిగారు. కేబుళ్లు ఇలానే తొలగిస్తే.. హైదరాబాద్ నగరమంతా ఇంటర్నెట్ సేవలు ఆపేస్తామని హెచ్చరిస్తున్నారు.

## యూరియా ఇవ్వకపోతే
# తీవ్ర ఉద్యమమే..

(మొదటి పేజీ తరువాయి)



తొక్కుతోందని మండిపడ్డారు. హరీష్‌రావు మాట్లాడుతూ.. 'నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి ఉండిరది. కేసీఆర్ ప్రభుత్వం చెప్పులకు చెక్ పెట్టి రైతుల చెంతకు యూరియా అందించింది. నేడు రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది. రైతులకు యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పెయిల్ అయింది. సగంమంది రైతులకు రుణమాఫీ కాలేదు. వడ్లు అమ్మి మూడు నెలలు అయినా రైతులకు 1300 కోట్ల రూపాయలు బోనస్ డబ్బులు ఇవ్వలేదు.

రుణమాఫీ పేరిట ఎంతకాలం రైతుల ఉసురు పోసుకుంటావ్ రేవంత్ రెడ్డి?. అన్నీ ఎగ్గొట్టడం తప్ప.. రేవంత్ రెడ్డి ఇచ్చింది ఏమిటి?. కేసీఆర్ గోదావరి జలాలతో రైతుల పాదాలు కడిగారు. రేవంత్ రెడ్డి యూరియా కోసం రైతులతో పోలీసుల కాళ్లు మొక్కిస్తున్నారు. ఏ ఎన్నికలు పెట్టినా కాంగ్రెస్‌కు ఆ చేతులే గుణపాఠం చెబుతాయి. అందాల పోటీలకు మీటింగ్‌లు పెట్టావు కానీ రైతుల కోసం ఎందుకు మీటింగ్‌లు పెట్టడం లేదు. రేవంత్ రెడ్డి చేతగాని ముఖ్యమంత్రి. బడే భాయ్ చోట భాయ్ కలిసి రైతులకు ఏం న్యాయం చేశారు. రైతులకి యూరియా ఇవ్వని కాంగ్రెస్ నాయకులకు గ్రామాల్లో తిరిగే హక్కు లేదు. 51సార్లు డిల్లీ వెళ్లిన రేవంత్ రెడ్డికి రైతులకు యూరియా ఇచ్చే దమ్ములేదు, ముందుచూపు లేదు. రాష్టంలో రేవంత్ రెడ్డి ఎమర్జెన్సీ పాలన తెచ్చారు. యూరియా ఇవ్వని కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకుంటాం. వెంటనే రైతులకు యూరియా అందించాలి. లేకుంటే యూరియా కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం.

# ఉప రాష్ట్రపతి ఎన్నికలు..



(మొదటి పేజీ తరువాయి)

కూర్చొని ఆలోచించి.. ఎన్నికల తేదీ నాటికి మా వైఖరిని ప్రకటిస్తాం. ఒకటి మాత్రం గుర్తు చేస్తున్నా. ఏం ఎన్‌డీఏ కూటమిలో, ఇండియా కూటమిలో లేము. ఇద్దరు అభ్యర్థుల్లో ఎవరికి మద్దతు చేయాలనే విషయంలో ఢిల్లీ నుంచి ఎలాంటి ఒత్తిడి లేదు. ఏ ఒత్తిడికి తలొగ్గాల్సిన అవసరం లేదు'

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా..**

'మేం తెలంగాణ ప్రజలకు మూడ్‌కు అనుగుణంగా, తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు, ప్రయోజనాలకు అనుగుణంగా ఏ నిర్ణయమైనా తీసుకుంటాం. ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రేవంత్‌రెడ్డి పెట్టిన వ్యక్తి అయితే తాము వ్యతిరేకిస్తాం. కాంగ్రెస్ అనే చిల్లర పార్టీ, థర్డ్ క్లాస్ పార్టీ ఇవాళ రాష్ట్రంలో ప్రజలను ఎంత అరిగోస పుచ్చుకుంటున్నదో రాష్ట్ర ప్రజలకు తెలుసు. అలాంటి థర్డ్ క్లాస్ ముఖ్యమంత్రి.. థర్డ్ క్లాస్ పార్టీ పెట్టిన అభ్యర్థిని మేం సమర్థిస్తామని మీరెలా అనుకుంటారు? ఇవాళ జరుగుతున్నది అంతా ఒక డ్రామా. ఉప రాష్ట్రపతి ఎన్నికల విషయంలో డ్రామా. నిన్న మొన్నటి వరకు ఇదే రేవంత్‌రెడ్డి ఏమన్నడు? బీసీల విషయంలో మా పార్టీ చిత్తశుద్ధితో ఉన్నది. బలహీన వర్గాల విషయంలో ఢిల్లీ వరకు కొట్లాడుతాం.. అవసరమైతే అంతరిక్షం వరకైనా కొట్లాడుతం అన్నడు. మరి బీసీని అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు. అంత ప్రేమ ఉన్నప్పుడు బీసీ అభ్యర్థిని పెట్టలేదు. తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థి దొరకలేదా? కంచ ఐలయ్యను పెట్టాల్సింది' అన్నారు.

**బీసీలపై ప్రేమ నోట్లోనే ఉంటది..**

'తెలంగాణ నుంచి బీసీ అభ్యర్థిని పెట్టి ఇదిగో మా చిత్తశుద్ధి అని చెప్పుకునేది ఉండే. బీసీలపై ప్రేమ మాత్రం నోట్లోనే ఉంటది. ఎన్నికల్లో నిలబెట్టే సరికి బీసీలు కనిపించరు మీకు. మీ మాటలు మేం నమ్మాలి.. మీ వెనుకలా నిలబడాలి. మీరేమైనా మెర్బాని చేస్తున్నారా మాకు. మాది స్వతంత్రమైనా పార్టీ. ఎన్‌డీఏ, ఇండియాలో లేము. మోదీ మా బాస్ కాదు.. రాహుల్ మా బాస్ కాదు. తెలంగాణ ప్రజలు మా బాస్‌లు. వారి ఆలోచన, అభిప్రాయానికి అనుగుణంగా మా నిర్ణయం ఉంటుంది. ఒకటిమాత్రం వాస్తవం. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే. తెలంగాణను ఇద్దరూ ముంచినవారే. 11 ఏళ్లు బీజేపీ ఏం చేయలేదు. 20 నెలలుగా కాంగ్రెస్ ఏమీ చేయలేదు. ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదు. ఆ ఇద్దరు అభ్యర్థులను సీరియస్‌గా తీసుకోవాల్సిన ఆలోచన ఉంటుందని వ్యక్తిగతంగా నేను అనుకోను. కానీ, నా అభిప్రాయం పార్టీ అభిప్రాయం కాదు. పార్టీగా కూర్చొని ఆలోచించి నిర్ణయం తీసుకుంటాం. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇన్‌చార్జీలు, రాష్ట్ర కమిటీ.. అవసరమైతే కేసీఆర్‌తో అభిప్రాయాలు చెప్పి పార్టీగా ఒక నిర్ణయం తీసుకుంటాం. వ్యక్తిగతంగా మాత్రం కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. రెండు తెలంగాణకు పనికివచ్చే పార్టీలు కాదు. రెండు ఢిల్లీ పార్టీలే, వాటిని పట్టించుకోవాల్సిన, వాటి రాజకీయం కోసం ఆలోచించాల్సిన అవసరం లేదనేది వ్యక్తిగతంగా నా అభిప్రాయం' అన్నారు.



# గోదావరి జలాలు విడుదల చేయాలని రైతుల ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

పెద్దపాడు, పెదరామచర్ల, ఓబుల్ కేశవపూర్, బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామాల రైతులు ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ చెరువులు, కుంటల్లో గోదావరి జలాలు విడుదల చేసి ఇక్కడి బోరుబావులు ఎండిపోకుండా ఉండటానికి అధికారులు కృషి చేయాలన్నారు. వర్షాకాలంలోనే పొలాలు బీడుగా ఉన్నాయని గోదావరి జలాలు విడుదల చేస్తే కొద్దిగా గొప్ప పంటలు వేసుకోవడానికి వీలుంటుంది అన్నారు. కరువు ప్రాంతమైన జనగామ పై ప్రభుత్వం పట్టించుకొని గోదావరి కాలువలకు నీటిని విడుదల చేయాలన్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రైతుల బాధను పట్టించుకుని కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని వేడుకున్నారు. ధర్నా నిర్వహిస్తున్న రైతులను పోలీసులు సర్దిచెప్పి ధర్నాను విరివింప చేశారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు కలిసి నీటిని విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్..

(మొదటి పేజీ తరువాయి)

ఆరు స్లాబుల ద్వారా లైసెన్స్‌ల జారీ చేయనున్నట్లు నోటిఫికేషన్‌లో ఎక్సైజ్‌శాఖ వెల్లడిరచింది. 2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి స్లాబులుంటాయని చెప్పింది. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లెసెన్స్ గడువు ఈ ఏడాది నవంబర్‌తో ముగియనున్నది. డిసెంబర్ నుంచి మద్యం దుకాణాల ఏర్పాటుకు కొత్త లైసెన్స్‌దారులను లాటరీ ద్వారా ఎక్సైజ్‌శాఖ ఎంపిక చేయనున్నది. రాష్ట్రంలో 2600కుపైగా మద్యం దుకాణాలున్నాయి. అయితే, గతంలో దరఖాస్తు ఫీజు రూ.2లక్షలు ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.3లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గత నోటిఫికేషన్ సమయంలో తిరిగి ఇవ్వని దరఖాస్తు ఫీజు కింద ప్రభుత్వానికి రూ.1350కోట్లు.. దరఖాస్తుల లైసెన్స్ ఫీజు కింద రూ.3500కోట్లకుపైగా ఆదాయం సమకూరింది. ఈ సారి భారీగా ఆదాయం వచ్చే అవకాశం ఉందని సర్కారు భావిస్తున్నది.



తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ



హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)

రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని కొనియాడారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడు అయ్యారని రేవంత్ చెప్పుకొచ్చారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు.

బుధవారం దివంగత ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి. ఈ సందర్భంగా తెలంగాణ సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి రేవంత్, కాంగ్రెస్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'దేశ సమగ్రతను కాపాడేందుకు రాజీవ్ గాంధీ అమరుడయ్యారు. దేశానికి సాంకేతిక నైపుణ్యాన్ని కృషి చేసిన పునాదులు వేసిన నేత రాజీవ్ గాంధీ. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం రాజీవ్ గాంధీ కల్పించారు.

రాహుల్ గాంధీ దేశానికి ప్రధాని అవ్వగానే 21ఏళ్లకే ఎమ్మెల్యేగా పోటీ చేసే విధంగా అసెంబ్లీలో బిల్లు పెడతాం. దేశ కలలు సహకారం కావాలంటే రాహుల్ గాంధీ ప్రధాని అవ్వాల్సిందే. స్థానిక సంస్థల్లో చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించిన నేత రాజీవ్ గాంధీ. సిలికాన్ వ్యాలీని ఈరోజు మహిళలలు నడుపుతున్నారు అంటే రాజీవ్ ఘనతే. నేటి యువతకు ఆయన స్ఫూర్తి ప్రదాత. రాజీవ్ స్ఫూర్తితో తెలంగాణలో పరిపాలన కొనసాగిస్తున్నాం. ఎస్సీ ఉప కులాల వర్గీకరణకు మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. అలాగే, మూసీ ప్రక్షాళనను మన ప్రభుత్వం చేయబోతోంది అని చెప్పుకొచ్చారు.





దమ్మాయిగూడ–నాగారం రహదారి గుంతల మయం

- వాహనదారుల నడుములు విరిగే పరిస్థితి
- వర్షా ల వల్ల ప్రమాదాల పెరుగుదల
- విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు

దమ్మాయిగూడ, ఆగస్టు 19(తెలంగాణ ముచ్చట్లు):

మేడ్చల్ నియోజకవర్గంకీసరమండలం దమ్మాయిగూడ చౌరస్తా నుండి నాగారం వరకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు నరకయాతన పడుతున్నారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేయాలంటే నడుములు విరిగిపోతున్నాయన్నట్లుగా పరిస్థితి ఏర్పడింది.ఈ సమస్యపై స్థానికులు పలుమార్లు సంబంధిత అధికారులను సంప్రదించినా పట్టించుకునే వారు లేరని విమర్శిస్తున్నారు. ప్రభుత్వాలు, పాలకులు మారినా రహదారి పరిస్థితి మాత్రం అలాగే కొనసాగుతుందంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా రహదారిపై గుంతలు నీటితో నిండిపోవడంతో ప్రమాదాలు పెరిగాయి. ఇప్పటికే ఐదుగురు వాహనదారులు గుంతల్లో పడి గాయపడ్డారని సమాచారం. చిన్న దూరం వెళ్లాలన్నా 30 నుండి 45 నిమిషాలు పడుతోందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోజూ స్కూల్‌కి వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై మున్సిపల్ కమిషనర్ వెంకటరెడ్డి, ఆర్అండ్‌బి అధికారి విట్టలయ్యలను సంప్రదించగా, రాబోయే రెండు రోజుల్లో గుంతలను పూడ్చామని హామీ ఇచ్చారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు 20 Aug 2025-20 Aug 2025 - Page 4

# తెలంగాణ ముచ్చట్లు కథనానికి స్పందన..

**రహదారి మరమ్మతులు**

దమ్మాయిగూడ,ఆగస్టు20 (తెలంగాణ ముచ్చట్లు):

దమ్మాయిగూడ-నాగారం రహదారి గుంతల మయం అనే శీర్షికతో తెలంగాణ ముచ్చట్లు దినపత్రికలో బుధవారం ప్రత్యేక కథనం ప్రచురితమైన వెంటనే అధికారులు కదిలారు. వర్షాకాలం కారణంగా రహదారి దుస్థితి చెంది గుంతలతో నిండిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనే అంశాన్ని పత్రిక స్పష్టంగా ప్రస్తావించడంతో ఆర్ అండ్ బి శాఖ, మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులు రహదారి పరిస్థితిని పరిశీలించి అత్యవసర చర్యలు చేపట్టారు.రహదారిపై గుంతలు పూడ్చి మరమ్మతు పనులు పూర్తి చేయడంతో వాహన రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందులు గణనీయంగా తగ్గాయి. రోడ్డు మరమ్మతులు పూర్తయ్యాక వాహనదారులు, స్థానిక ప్రజలు ఊరట వ్యక్తం చేశారు.

ఈ మరమ్మతులు జరగకముందు రహదారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారినట్లు ప్రజలు తెలిపారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు ఈ మార్గంలో ప్రయాణించేవి కావడంతో చిన్నపాటి ప్రమాదాలు తరచూ చోటుచేసుకునే పరిస్థితి ఏర్పడింది. రహదారి పనులు పూర్తయ్యాక ఆ భయం తొలగిపోయిందని ప్రయాణికులు పేర్కొన్నారు.

ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి పరిష్కారం దిశగా చర్యలు జరగేలా చేయడంలో తెలంగాణ ముచ్చట్లు మరోసారి కీలక పాత్ర పోషించింది. ప్రజలకు అద్దం పట్టే కథనాలు అధికారులను కదిలించి ఫలితాలు ఇవ్వడమే కాకుండా, స్థానికుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో తోడ్పడుతున్నాయి.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

కాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు




కాజీపేట్ లోని డిజిల్ కాలనీ చౌరస్తాలో 47 వ డివిజన్ అధ్యక్షుడు షేక్ అజ్గర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ సమాచార విప్లవానికి ఆధ్యుడని, దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మహనీయుడని కొనియాడారు. దేశంలో కంప్యూటర్ కమ్యూనికేషన్ అభివృద్ధి చెందాయి అంటే రాజీవ్ గాంధీ చొరవఅని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇప్ప. శ్రీకాంత్, మైసారపు.సిరి లారెన్స్,పసునూరి. మనోహర్, దొంగల కుమార్ యాదవ్, బిలాల్, తమ్మడి మధు, దువ్వ రాజులు, కొమురవెల్లి రమేష్, కాలేశ్వరం వంశీ, ఎండి మదర్, మహేష్, శోభనమైన బిక్షపతి, మాతంగి స్వామి, సిరిపాక కుమార్, స్వామి, రేణుక, సల్లూరి నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఘనంగాశ్వేతార్క గణపతి నవరాత్రి ఉత్సవాలు

కాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు




కాజీపేటలోని ప్రసిద్ధి చెందిన శ్వేతార్క మూల గణపతి నవరాత్రి ఉత్సవాలను నేటి నుండి 16రోజులపాటు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లను పూర్తి చేశామని ,షోడశ నవరాత్రి ఉత్సవాలు, కళ్యాణోత్సవం ను విజయవంతం చేయాలని దేవాలయ వైదిక కార్యనిర్వాహణాధికారులు బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ, పరిపాలన నిర్వాహకులు సాయి కృష్ణ శర్మలు కోరారు. ఆలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది 16 రోజుల పాటు నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను బ్రహ్మశ్రీ అన్నవర్జుల భరత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో ప్రధాన యాజీకమును శ్రీ గురు మదనానంద సరస్వతి పీఠాదీశులు మాధవానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో జరుగుతున్నట్లు వారు తెలిపారు. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోజుకో విధంగా ప్రత్యేక పూజలు, హోమాలు, దర్బారు సేవ, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించబడతాయని వారు పేర్కొన్నారు. వివిధ జిల్లాల ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు దేవాలయ నిర్వాహకులు ఏర్పాట్లను చేసినట్లు వారు వెల్లడించారు. దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారి పేర్కొన్నారు. ఈ ఉత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం నవరాత్రి ఉత్సవాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక చైర్మన్ అయినవోలు వెంకటేశ్వర శర్మ దేవాయ మేనేజర్ లక్క రవి, గురు స్వామి సదానందం లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

ఖమ్మం బ్యూరో, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు)



తిరుమలాయపాలెం మండలానికి చెందిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఊరట కల్పిస్తూ సీఎంఆర్ఎఫ్ నిధులను ప్రభుత్వం అందజేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో 54 మంది లబ్ధిదారులకు రూ.18 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్, బోడా మంగీలాల్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, వున్నం రాజశేఖర్, గుర్రాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజలకు భరోసా కల్పించేలా పలు సంక్షేమ చర్యలు చేపట్టిందని, ముఖ్యంగా వైద్య ఖర్చులు భరించలేని పేదల కోసం సీఎంఆర్ఎఫ్ నిధులను వేగంగా అందజేస్తోందని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో పేదలకు అండగా నిలబడటం.... ఒక్కో కుటుంబానికి నమ్మకం కల్పించడం తమ ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ సహాయం పొందిన లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ... కాంగ్రెస్ ప్రభుత్వం తమకు కష్టకాలంలో అండగా నిలిచిందని కృతజ్ఞతలు తెలిపారు.

# అధిక వర్షా ల వల్ల నష్టపోయిన పెసర పత్తి రైతులను ఆదుకోవాలని

- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



బుధవారం చింతకాని మండలంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొదుమూరు వందనం రాఘవాపురం గ్రామాల్లో అధిక వర్షాల వల్ల పెసర సాగు చేసిన పొలాలు పత్తి చేలు సందర్శించడం జరిగింది అధిక వర్షాల వల్ల చేతికొచ్చిన పెసర పైరులు మొత్తం మొలకలు వచ్చి బూజరాలుగా మారి రైతులకు తీవ్ర నష్టం జరిగింది మరియు పత్తి చేలో అధిక వర్షపాతం వల్ల నీళ్లు నిలిచి మొక్కలు చనిపోయి తీవ్ర నష్టం జరుగుతుంది కావున ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని మండలవ్యవసాయ శాఖ అధికారులు చే క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టం అంచనా వేసి తక్షణమే నష్టపరిహారం విడుదల చేయాలని రైతుల్ని ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు,& కార్యదర్శి దొబ్బల వెంగళరావు, పదిమల వెంకట నరసయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సింగారపు సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గోగుల ఆది, వ్యవసాయ కార్మిక సంఘం చింతకాని మండల అధ్యక్షులు వేముల జానకి రాములు,ఏఐవైఎఫ్ జిల్లా కోశాధికారి కొల్లి రవి, షేక్ దస్తగిరి, నక్కన బోయిన కృష్ణ, నారపోగు నాగార్జున్, ఉప సర్పంచ్ వీరబాబు, నీరేడు గోవిందరావు, నారపోగు శ్రీను, నక్కన బోయిన శ్రీను, భాను, దొబ్బల నరసింహారావు , కొండపర్తి బాలాజీ రావు, మేడ వీరయ్య, ఉపేందర్, రామలింగం, సింగారపు రాంబాబు, నారపోగు వసంత రావు, వలిరాజు, ఆవుల పుల్లయ్య, అమర్లపూడి ఎంకన్న, మండల నాయకులు, గ్రామ నాయకులు పాల్గొన్నారు

# ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడం అభినందనీయం

- కుల, మత పార్టీలకతీతంగా గ్రామస్తులు కలిసి ఉండాలి*
- హనుమకొండ ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి.

హసన్ పర్తి, తెలంగాణ ముచ్చట్లు.



హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం ముచ్చర్ల గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాన్ని వాడుకోవడం ద్వారా గ్రామంలో ప్రశాంత వాతావరణం ఉంటుందని అన్నారు, కుల, మత, రాజకీయ పార్టీలకతీతంగా గ్రామస్తులంతా కలిసిమెలిసి ఉండాలని, మద్యనిషేధం కోరుతూ గ్రామంలో బెల్ట్ షాపులను పూర్తిగా అరికట్టడంలో గ్రామ అభివృద్ధి కమిటీ, యువత చేసిన కృషి అభినందనీయమని, మిగతా గ్రామాలు కూడా ముచ్చర్ల గ్రామాన్ని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు, ఈ విషయంలో గ్రామస్థులకు పోలీస్ శాఖ ప్రతినిత్యం అండగా ఉంటుందని తెలియజేశారు.గ్రామంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరిగిన వెంటనే పోలీస్ వారికి సమాచారం అందిస్తే తక్షణమే దోషులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ముచ్చర్ల గ్రామంలో శాంతి భద్రత పరిరక్షణ కోసం నిర్విరామంగా కృషి చేస్తున్న గ్రామ పోలీస్ అధికారి నాగపూరి యాదగిరి గౌడ్ ను ఈ సందర్భంగా ఏసీపీ,గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో హసన్ పర్తి సీఐ చేరలు,ఎస్సై రవికుమార్, సిద్దయ్య,కాంగ్రెస్ నాయకులు దేవరకొండ అనిల్ కుమార్,కూడా మాజీ చైర్మన్ సంఘంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,పెద్ది ఇంద్రసేన రెడ్డి,మాదూరి మనోహర్,మండల రవీందర్,చల్ల వెంకటేశ్వర్ రెడ్డి,సుర ప్రతాప్,దామెర శ్యామ్,సారయ్య మాట్టడ సాంబయ్య,ప్రతాప్,జితేందర్, సాంబరాజు,పులిగారి రాజేష్,సుర ప్రమోద్, రాము యాదవ్,కంచరకుంట్ల మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి,రావుల యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఆగస్ట్ 22న పనుల జాతర - 2025 ప్రారంభం...

**–జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



ఆగస్టు 22న పనుల జాతర 2025 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవం, క్రొత్త పనులకు భూమి పూజ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు గాను "పనుల జాతర 2025" ను నిర్వహించుటకు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 20 మండలాల పరిధిలోని 571 గ్రామాలలో ఆగస్టు 22న "పనుల జాతర2025" నిర్వహించుటకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిందని తెలిపారు. ఉపాధి హామీ పథకం, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, స్వచ్ఛభారత్ వంటి విభాగాలలో చేపట్టిన, చేపట్టనున్న పనులకు ఈ సందర్భంగా ప్రారంభోత్సవాలు, భూమి పూజలు నిర్వహించనున్నామని అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు ఆయా నియోజక వర్గాల పరిధిలో పాల్గొంటారని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ భవనాలు, స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ) ద్వారా చేపట్టిన సెగ్రిగేషన్ షెడ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, "ఇందిరా మహిళా శక్తి - ఉపాధి భరోసా" క్రింద వ్యక్తిగత ఆస్తుల కల్పన పనులు పశువుల కొట్టం, కోళ్ళ, గొర్రెల షెడ్, పండ్ల తోటలు, వానపాముల ఎరువుల తయారీ, అజోలా పిట్ నిర్మాణం, "జలనిధి" క్రింద వాన నీటి సంరక్షణభూగర్భ జలాలు పెంచే ఫారమ్ పాండ్స్, ఊట కుంటలు వంటి పనులకు ప్రారంభోత్సవాలు, భూమి పూజలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని తెలిపారు.

ఉపాధి హామీ పథకంలో ఎక్కువ రోజులు పని చేసిన కూలీలను, దివ్యాంగులను, పారిశుధ్య కార్మికులను, హరిత సంరక్షకులను ఈ సందర్భంగా సన్మానిస్తామని, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి విభాగాల అధికారులు అనగా ఉపాధి హామీ, స్వచ్ఛభారత్, ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, వాటర్ షెడ్ వంటి అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆర్ఎస్ఎస్ విధానాలనే బిజెపి అనుసరిస్తుంది

- **సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ మాదినేని రమేష్.**

**సత్తుపల్లి, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**



స్థానిక రావి వీరవెంకయ్య భవనం లో సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం రావుల రాజాబాబు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశం సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్ మాట్లాడుతూ, బిజెపి ఆర్ఎస్ఎస్ విధానాలతో ముందుకు పోతుందన్నారు. ఆగస్టు 15 సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ, ఆర్ఎస్ఎస్ విధానాలను బలపరుస్తూ దేశానికి ఆర్ఎస్ఎస్ ఎన్జీవో అని అనటం శోచనీయం అని అన్నారు. ఒకపక్క పార్లమెంట్లో లో ఓట్ల తొలగింపు పై చర్చ జరుగుతుంటే కేంద్ర ప్రభుత్వం బీహార్ రాష్ట్రంలో సుమారు 65 లక్షల ఓట్లు తొలగింపు నిరసనగా పార్లమెంట్లో చర్చ జరుగుతూ ఉంటే దాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం కేంద్రం చేస్తుందన్నారు. ముస్లిం ఓట్లను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం అధికారం దాహం కోసం కుట్ర పన్నుతుంది అని అన్నారు. ఎన్నికల సంఘాన్ని, ఈడి, సిబిఐ సంస్థలను బిజెపి పావుగా వాడుకొని రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఓటర్ సవరణ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కేంద్రం రాష్ట్రాలకు రావలసిన యూరియా ఆరున్నర లక్షల టన్నులు యూరియా రాష్ట్రాలకు ఇవ్వాల్సి ఉండగా కేవలం 4 లక్షల టన్నులు మాత్రమే ఇవ్వటం వల్ల రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత వచ్చిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రాష్ట్రానికి ఇవ్వాల్సినటువంటి యూరియాను అందించి రైతన్నలను ఆదుకోవాలని అన్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన చేస్తుంటే అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తుందని అన్నారు. ఉన్న యూరియాను రైతులందరికీ అందించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తుందని ప్రభుత్వం తక్షణమే స్పందించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలికపోగు సర్వేశ్వరావు, చావా రమేష్, వలి, భాస్కర్, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు కూలిన ఇండ్ల ను పరిశీలించిన చిన్నారెడ్డి

**వనపర్తి, ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**





అకాల వర్షాలకు కూలిన ఇండ్లను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి పరిశీలించారు. బుధవారం పెద్దమందడి మండలంలోని పలు గ్రామాలలో కూలిన ఇండ్లను ఆయన పరిశీలించారు. పరిశీలించి వనపర్తి జిల్లాలో గత కొన్ని రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురవడంతో పెద్దమందడి మండలం లో జంగమయ్య పల్లె గ్రామానికి చెందిన బోయ అంజయ్య, దొడగుంటపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సాయి భార్గవి రాజశేఖర్ శెట్టి, మోజర్ల గ్రామంలో పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గట్టు దయాకర్ వాళ్ల ఇల్లు కూలిపోయిన విషయం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొని కూలిన ఇండ్లను పరిశీలించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూ..ఇల్లు కూలిన కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడం అదృష్టం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టిందని ఇల్లు కూలిన బోయ అంజయ్య, సాయి భార్గవి రాజశేఖర్ శెట్టి, గట్టు దయాకర్ వాళ్ల కు ఇందిరమ్మ ఇండ్ల ఇచ్చి ఆదుకుంటామని తెలిపారు. జిల్లా కలెక్టర్ తో,ప్రభుత్వ రెవిన్యూ అధికారులతో మాట్లాడి ప్రభుత్వం తరపున రావాల్సిన సహాయని ఇండ్లు కూలిన వారికి అందజేయాలని సూచించారు.పెద్దమందడి మండల ఎంపీడీవో తో మాట్లాడి షిథీల అవస్థలో ఉన్న ఇండ్లకు,నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీపీసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, పెద్దమందడి బీసీ సెల్ అధ్యక్షుడు రఘు, సీనియర్ నాయకులు బాల్ చందర్, రాఘవేంద్ర రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన సుధీర్ ను సన్మానించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

**వనపర్తి,ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తి మాజీ కౌన్సిలర్ నాగన్న యాదవ్ కుమారుడు సుధీర్ కుమార్ ఇటీవల ఇస్రో (భారత అంతరిక్ష పరిశోధన సంస్థ) నిర్వహించిన పోటీ పరీక్షలలో జాతీయ స్థాయిలో 51వ ర్యాంక్ సాధించి శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. ఇస్రో శాస్త్రవేత్తగా ఎంపికైన సుదీర్ ను బుధవారం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి శాలువాతో సన్మానించి అభినందించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుతరం యువత దీక్ష,దక్షత,పట్టుదలతో కష్టపడితే వివిధ రంగాలలో అద్భుతాలు సృష్టిస్తారు అని గతములో కేంద్ర సర్వీసులలో చూస్తే ఎక్కువ కేరళ,తమిళనాడు,బీహార్ ప్రాంతాల విద్యార్థులు విజయం సాధించేవారని,నేడు పరిస్థితి చూస్తే దశాబ్ద కాలంగా తెలంగాణలో కేంద్ర సర్వీసులలో యువత ప్రతిభ కనపరుస్తూ ఉన్నత ఉద్యోగాలు సాధిస్తున్నారని దీనికి కారణం తెలంగాణలో సుస్థిర ఆర్థిక ప్రగతి సాధించడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులకు ప్రోత్సహిస్తున్నారని అంతే స్థాయిలో ప్రభుత్వ ప్రోత్సాహించడం కూడా శుభపరిణామమని అన్నారు.సుధీర్ మరింత ఉన్నతస్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం అందించాలని కోరారు.ఈ సందర్భంగా సుదీర్ కుమార్ తల్లితండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో గట్టు యాదవ్,పలుస. రమేష్ గౌడ్,నందిమల్ల. అశోక్,కె.మాణిక్యం,రఘువర్ధన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్స్ ఉంగ్లం.తిరుమల్,కంచ.రవి,మహేశ్వర్ రెడ్డి,జోహెబ్,హుస్సేన్, చిట్యాల. రాము,మల్లికార్జున స్వామి,పెండెం.శ్రీనివాసులు,వెంకటస్వామి,తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి!

- **ఎమ్మెల్యే మట్టా రాగమయి.**

**సత్తుపల్లి, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**

భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 81వ జయంతి సందర్భంగా, బుధవారం సత్తుపల్లి పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులు. అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కటింగ్ చేశారు.

రాగమయి మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు గాదె చెన్నారావు, చల్లగుళ్ళ నరసింహారావు, రవీందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తోట సుజలారాణి, చల్లగుళ్ళ కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# రఘువీర్ నీ పరామర్శించిన ఐఎన్టియుసి బృందం

**సత్తుపల్లి, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**

స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఐఎన్టీయూసీ అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ రఘువీర్ ఈపి ఆపరేటర్, జే.వి.ఆర్ ఓసిలో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యం కారణంగా హైదరాబాద్ ఒమేగా ఆస్పత్రిలో చికిత్స పొందిన విషయం తెలుసుకున్న కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐఎన్టీయూసీ బృందం. సత్తుపల్లి లోని తన స్వగృహంలో కలసి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

పరామర్శించిన వారిలో బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్, నాగ ప్రకాష్, సీతారామరాజు, ఫిట్ సెక్రటరీలు రామారావు, బాలాజీ, నాగేశ్వరరావు నాయకులు కోటి, రత్నకుమార్, భాను కమల్, తిరుమలరావు, నరేందర్, సందీప్, మురళి, సదానందం, మున్వర్ ఖాన్, కొప్పుల కుమార్, సాయి ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.




# వనపర్తి జిల్లా 108 అంబులెన్స్ సిబ్బంది నిజాయితీకి అభినందనలు

**వనపర్తి,ఆగస్టు20(తెలంగాణముచ్చట్లు):**

వనపర్తి 108 అంబులెన్స్ సిబ్బంది తమ నిజాయితీతో మరోసారి ప్రత్యేకంగా నిలిచారు. మంగళవారం రాత్రి రాజు అనే రోగిని వనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేర్పించిన అనంతరం, బుధవారం ఉదయం వాహనాన్ని శుభ్రం చేస్తుండగా ఒక మొబైల్ ఫోన్ మరియు రూ.2500 నగదు దొరికాయి. అవి రోగి రాజుకు చెందినవని గుర్తించిన వెంటనే, ఆయన్ని సంప్రదించి వాటిని తిరిగి అందజేశారు .ఈ సందర్భంలో సేవా ధర్మాన్ని మాత్రమే కాకుండా నిజాయితీని కాపాడిన అంబులెన్స్ పైలట్ శ్రీనివాసులు మరియు ఈఎంటి బుద్వేష్ ను వనపర్తి జిల్లా 108 డిస్ట్రిక్ట్ మేనేజర్ మహబూబ్ అభినందించారు.

# వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి మాజీ ఎంపీ నామ సంతాపం

- **వెలగపూడి సురేందర్ తో ఫోన్లో మాట్లాడి పరామర్శించిన మాజీ ఎంపీ నామ**

**ఖమ్మం బ్యూరో,**
**ఆగస్టు 20,(తెలంగాణ ముచ్చట్లు)**



సీనియర్ రాజకీయ నాయకులు, మార్క్ ఫైడ్ మాజీ డైరెక్టర్ వెలగపూడి శివరాం ప్రసాద్ మృతి పట్ల బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్ సభ పక్షనేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు. ఆయన కుమారుడు వెలగపూడి సురేందర్ కు నామ ఫోన్ చేసి మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ లో ఉన్న నాటి నుండి వెలగపూడి తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా మాజీ ఎంపీ నామ గుర్తు చేసుకున్నారు. రాజకీయ జీవితంలో వెలగపూడి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేసే వారని కొనియాడారు. ఆయన ఆత్మకి శాంతి కలగాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# వనపర్తి వైద్య విద్యార్థికి నీట్ పీజీలో ఆల్ ఇండియా 16 ర్యాంక్

**వనపర్తి,ఆగస్టు 20 (తెలంగాణ ముచ్చట్లు):**



వనపర్తికి చెందిన సివిల్ కాంట్రాక్టర్ వైకుంఠ రెడ్డి మనవడు రిత్విక్ రెడ్డి ఈ ఏడాది నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 684 మార్కులతో 16వ ర్యాంక్ సాధించాడు. స్వప్న భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి చిన్ననాటి నుంచే చదువులో చాలా చురుకైన విద్యార్థిగా ముందున్నాడు. ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు హైదరాబాదులో చదివిన రిత్విక్ రెడ్డి 2019 నీట్ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భూపాల్ లో గల ఎయిమ్స్ లో మెడిసిన్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు. ఆ తర్వాత ఎలాంటి కోచింగ్ లు తీసుకోకుండానే ఇంట్లోనే స్వతహాగా ప్రిపేర్ అయ్యి 2025 నీట్ పీజీ పరీక్షలో అఖిలభారత స్థాయిలో 16 వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో ఒకటవ ర్యాంకు సాధించి తల్లిదండ్రుల లక్ష్యాన్ని చేరుకున్నాడు. అలాగే చిన్ననాటి నుంచి తన మనవడికి అన్ని విధాల ఆర్థిక తోడ్పాటు అందించిన నానమ్మ ప్రమీల తాతయ్య వైకుంఠ రెడ్డిల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. తమ మనవడు రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు తో పాటు జాతీయస్థాయిలో 16 వ ర్యాంకు సాధించడం వెంకటేశ్వర స్వామి కృపగా భావిస్తున్నామని వారు అన్నారు.

# వినాయక విగ్రహాలు ఏర్పాటుకు పోలీసు అనుమతి తప్పనిసరి

- **పోలీసు నిబంధనలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి**
- **జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి,ఆగస్టు20 (తెలంగాణ ముచ్చట్లు):**



ఈ నెల 27న బుధవారం నాడు వినాయక చవితి పండుగ సందర్భంగా వనపర్తి జిల్లా పరిధిలో మండపాలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకుని ఉత్సవాలు జరుపుకోవాలనుకునేవారు తప్పనిసరిగా పోలీసుశాఖ నుండి అనుమతి పొందాలని, ఆన్లైన్ ద్వారా విగ్రహాల ఏర్పాటు కు సంబంధించిన పూర్తి సమాచారం ఆన్లైన్ ద్వారా అందించాలని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ఆన్లైన్ లింక్ ను క్లిక్ చేసి అందులో దరఖాస్తు దారుని వివరాలు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న ప్రదేశం, అది ఏ పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, విగ్రహం ఏర్పాటు చేస్తున్న మండపం ఎత్తు, కమిటీ సభ్యులు పేర్లు వారి ఫోన్ నెంబర్లు, విగ్రహం ప్రతిష్టించే రోజు, నిమజ్జనం చేసే తేదీ సమయం, ప్రదేశం, ఆ ప్రదేశానికి ఏ వాహనంలో చేరుకుంటారు, అదేవిధంగా మండప నిర్వహకులు, గణపతి కమిటీ సభ్యులు, వాలంటీర్ల వివరాలు,ఫోన్ నెంబర్లు చిరునామా పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలోని పట్టణాలలో మరియు గ్రామాలలో నిర్వహించే గణపతి మండప నిర్వహకులు ఈ వెబ్సైట్ నందు వివరాలను పొందుపరచాలని సూచించారు. ఆన్లైన్ ద్వారా వివరాలు కాని సందర్భంలో దగ్గర్లో ఉన్న పోలీస్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.గణేష్ మండపాల నిర్వహకులకు పోలీసు వారి సూచనలు పర్యావరణ పరిరక్షణకు ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయక ప్రతిష్టాపనకు ప్రాధాన్యత కేటాయించాలని ఎస్పీ తెలిపారు.బహిరంగ ప్రదేశాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసే మండప యజమానులు రహదారులపై, ప్రజలు తిరిగే రోడ్లపై ప్రతిష్టించరాదు. మరియు ఎట్టి పరిస్థితులలోను జనజీవనానికి అంతరాయం కలిగించరాదు.గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాల పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో పార్కింగ్ చేసుకొనె విధంగా పార్కింగ్ ఏర్పాట్లు చేసుకోవాలి. గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు,మండపాల బాధ్యత వహించే వారి వివరాలు,ఫోన్ నెంబర్లతో కూడిన ఫ్లెక్సీలను మండపంలో ఏర్పాటు చేయాలి.గణేష్ మండప నిర్వాహకులు విద్యుత్ సరఫరాకై విద్యుత్ శాఖ నుండి ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలి మరియు భారీ వర్షాల నేపథ్యంలో మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకొని, నాణ్యతతో కూడిన మండప నిర్మాణం చేపట్టాలన్నారు.మండపాల వద్ద మైకులు, స్పీకర్లను తక్కువ సౌండ్ తో, రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాట్లకు అనుమతి లేదు. ఎవరైనా లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి.గణేష్ మండపాల వద్ద టపాకాయలను, మందుగుండు సామాగ్రిని ఉంచరాదు, మండపాల వద్ద కరెంట్ పోయినా, ఇబ్బంది లేకుండా ఎమర్జెన్సీ ల్యాంప్ అందుబాటులో ఉంచుకోవాలి.మండపాల వద్ద వీడియో రికార్డింగ్ కోసం సి.సి.టివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి. గణేష్ మండపాల వద్ద లక్కీ లాటరీ లేదా బలవంతపు చందాలు చేయకూడదు.గణేష్మండపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గణేష్ మంటపం వద్ద ఇసుక బస్తాలను, నీటి డ్రమ్ములు వంటి అగ్ని నిరోధకాలను అందుబాటులో ఉంచుకోవాలి.

రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి వచ్చే పోలీస్ అధికారికి మంటప వలంటీర్లు సహకరించాలి. గణేష్ మండపాల వద్ద ఎప్పుడైన అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ముందు జాగ్రత్తలో భాగంగా దగ్గరలో రెండు బకెట్ల నీళ్లు,ఇసుక ఏర్పాటు చేసుకోవాలి.అత్యవసర సమయంలో, ఏదైనా సమాచారం ఉన్నా డయల్ 100 కు గాని, సంబంధిత పోలీ స్టేషన్లకు సమాచారం ఇవ్వాలి.ఎట్టి పరిస్థితులలోనూ పెద్ద శబ్దాలతో కూడిన లౌడ్ స్పీకర్స్, డి.జె. లకు అనుమతి లేదని అన్నారు. ఎవరైన డి.జె. ఏర్పాటు చేస్తే మండప నిర్వాహకులపై, డి.జె యాజమానులపై చట్ట రిత్యా చర్యలు తీసుకుంటామని ఎస్పీ అన్నారు.

# గోదావరి వరదలపై అప్రమత్తంగా ఉండాలి.

- **జిల్లా అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు.**

**దమ్మపేట, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఎస్పీ రోహిత్ రాజు తో ఫోన్ లో మాట్లాడిన మంత్రి తుమ్మల. ఎగువ నుంచి వరద ఉధృతి తో భద్రాచలం వద్ద రెండో ప్రమాద హెచ్చరిక దిశగా గోదావరు వరద ప్రవాహం ఉండటంతో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు. భద్రాచలం రామాలయం వద్ద కరకట్ట స్లూయిస్ లీకేజ్ లు లేకుండా సుభాస్ నగర్ కాలనీ వైపు వరద నీరు భద్రాచలం పట్టణంలోకి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గత వరదల అనుభవాలు దృష్టిలో పెట్టుకుని ఇరిగేషన్ రెవెన్యూ పంచాయితీ రాజ్ సిబ్బంది సన్నదంగా ఉండాలని మంత్రి తుమ్మల తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ముందస్తు చర్యలు తీసుకోవాలని వరద ఉధృతి ఎక్కువైతే పునరావస కేంద్రాల ఏర్పాటు గజ ఈతగాళ్లు ఎన్.డీఆర్ ఎఫ్ టీంలు వైద్య సిబ్బంది సన్నద్ధంగా ఉండాలని, రైతులు పశువులు కాపరులు వాగులు వంకలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీస్ సిబ్బంది వాగులు కల్వర్టుల వద్ద బందోబస్తుగా ఉండాలని, ఏ ఒక్కరికి ప్రాణ నష్టం లేకుండా అత్యవసర వైద్య సేవలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని మంత్రి తుమ్మల జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# కోట్ల రూపాయలు పెట్టి కొనుగోలు చేసిన ప్లాట్లపై వివాదాలు

**మల్లాపూర్,ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గం కాప్రా మున్సిపల్ పరిధిలోని మల్లాపూర్ డివిజన్ గోకుల్ నగర్ కాలనీలో ప్లాట్ల వివాదం తీవ్రరూపం దాల్చింది. ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత కూడా స్థానిక స్థాయిలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని బాధితులు ఆరోపిస్తున్నారు.

బీజేపీ మేడ్చల్ కౌన్సిల్ సభ్యుడు సంగిశెట్టి రవీందర్ సాగర్ బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నకిలీ జిపిఏ పత్రాలను తయారు చేసి కొందరు భూములను కబ్జా చేస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ కబ్జాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

గోకుల్ నగర్ కాలనీ 1968లో 34 ఎకరాల విస్తీర్ణంలో 408 ప్లాట్లతో లేఅవుట్ గా రూపొందించబడిందని, చాలా మంది అప్పట్లోనే కొనుగోలు చేసినప్పటికీ కొన్ని ప్లాట్లు మిగిలి ఉండటంతో వివాదాలకు దారితీస్తున్నాయని రవీందర్ సాగర్ వివరించారు. కొందరు స్థానికులు తప్పుడు పత్రాలు సిద్ధం చేసి విక్రయాలు జరుపుతున్నారని ఆయన ఆరోపించారు.

ఈ వివాదంపై పోలీసులు, మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకుని న్యాయబద్ధంగా ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని రవీందర్ సాగర్ అభిప్రాయపడ్డారు.





# తూత నాగమణి చిత్రపటానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు.!

- **కుటుంబానికి అండగా బిఆర్ఎస్ పార్టీ.**
- **ఐదు లక్షల చెక్కును కుటుంబానికి అందజేసిన జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు, తాతా మధు, మెచ్చా నాగేశ్వరరావు.**

**దమ్మపేట, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**

తెలంగాణ ఉద్యమ కారిణి తూత నాగమణి దశదిన కర్మలో ఎంఎల్ సి ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధు,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, దిండిగల్ రాజేందర్, తదితర నేతలతో కలిసి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుటుంబానికి అందజేయమని పంపిన 5లక్షల. రూపాయల చెక్కును కుటుంబసభ్యులకు అందజేశారు.

ఎంఎల్ సి తాత మధు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరువలేనిదనీ, అక్కచెల్లెమ్మల అందరికీ ఆమె ఆదర్శమని, తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని, వారి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఆశయం అనేది గొప్పదని, ఆ ఆశయం కోసం కొట్లాడినవారు గొప్పవాళ్ళని, ఆ గొప్పవాళ్ళల్లో మన నాగమణి అక్క ఉన్నారనీ చరిత్రలో నిలిచిపోతారనీ అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగ కాంతారావు మాట్లాడుతూ, నాగమణి ప్రతి ఉద్యమంలో ముందుండేవారనీ, పోరాటాలే తెలంగాణను తెచ్చాయని. ఇలాంటి ఉద్యమ నాయకురాల వలన మన కల నెరవేరిందనీ అన్నారు.

**మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ,**

నాగమణి లేకపోవడం పార్టీకి చాలా పెద్ద లోటు అని, కానీ ఆమె చేసిన సేవలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయనీ, బిఆర్ఎస్ పార్టీ తరపున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాము అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, రావు జోగేశ్వర రావు, దొడ్డ రమేష్, యుఎస్ ప్రకాష్ రావు, కాపు సీతామహా లక్ష్మి, సింధు, రాజు గౌడ్, సున్నం నాగమణి, దారా యుగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, డా: భూక్యా ప్రసాద్, మోహన్ రెడ్డి, రావుల శ్రీను, జలగం వాసు, గాజుబోయిన ఏసుబాబు, బుడే, పాకనాటి శ్రీను, నారం శేఖర్, మండవ సత్య, గుమ్మడపు విష్ణు, వల్లేపు నాగేశ్వరరావు, కుకలకుంట కిషోర్, భారత రాంబాబు, అనుదీప్, వేంపాటి భారత్, అబ్దుల్ జిన్నా, కునుసోతు చిట్టిబాబు,యాట్ల వెంకమ్మ, నల్లపు నాగేంద్ర రావు, శ్రీను,రాజు,తదితరులు ఉన్నారు.



# స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితులు

**వనపర్తి,ఆగస్టు20( తెలంగాణ ముచ్చట్లు):**

పెద్దమందడి జిల్లా పరిషత్ పాఠశాల 2005 2006 బ్యాచ్ పూర్వ విద్యార్థులు తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందించారు. పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామానికి చెందిన (గుండెమోని నాగరాజు) పెద్దమందడి మండల ప్రభుత్వ జిల్లా పరిషత ఉన్నత పాఠశాలలో 200506లో పదో తరగతి చదివాడు.రెండు నెలల క్రితం అనారోగ్యంతో అతను మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తోటి స్నేహితులు... తన స్నేహితుని కుటుంబానికి తమ వంతు ఏమైనా సహాయం చేయాలని అనుకున్నారు.స్నేహమంటే బ్రతికుండగా తిరగడమే కాదు స్నేహితుల కష్టంలో కూడా తోడుగా ఉండాలని, నాగరాజు కుటుంబానికి అండగా ఉండాలని నిర్ణయించుకున్న స్నేహితులు, తమతో పాటు చదువుకున్న మిత్రుని కుటుంబానికి స్నేహితులు అందరూ కలిసి జమ చేసుకున్న 84,000/ వేల రూపాయలను ఆర్థిక సహకారాన్ని అందించారు.

భవిష్యత్తులో కూడా తమ పిల్లల చదువుల విషయంలో ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించారు ..ఈ కార్యక్రమంలో 200506 బ్యాచ్ స్నేహితులు అందరూ పాల్గొన్నారు.

# అమాయకులనే టార్గెట్ గా సైబర్ మోసగాళ్లు వల..

- **ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి..**
- **తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

సమాజంలో అమాయకులనే టార్గెట్ గా ఎంచుకొని సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని, నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తల్లాడ ఎస్ఐ వెంకట కృష్ణ సూచించారు. బుధవారం తల్లాడలో ఆయన యువకులతో మాట్లాడుతూ ఫోన్లో ఓటీపీలు పంపిస్తూ బ్యాంక్ నుంచి సర్వీస్ చేస్తున్నామని, వచ్చిన ఓటీపీ చెబితే బ్యాంకు ఖాతాలో ఉన్న నగదును ఖాళీ చేస్తున్నారన్నారు.అపరిచిత నెంబర్ల నుంచి ఫోన్ వచ్చినప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ ఆన్లైన్ మోసాలకు తోడు ఏఐ టెక్నాలజీ డెవలప్ అయిందని మిమ్మల్ని మభ్యపెట్టి, డబ్బులు వసూలు చేస్తారని అలాంటి ఫోన్ కాల్స్ ను గుడ్డిగా నమ్మవద్దని తెలియజేశారు. యువత బెట్టింగ్లు అంటూ పెడదారిన వెళ్తున్నారని ఫోన్లో ద్వారా బెట్టింగ్ యాప్లను డౌన్లోడ్ చేసుకొని లక్షల్లో డబ్బులతో పాటు కొంతమంది యువకులు ప్రాణాలు కూడా కోల్పోతున్నారని ఇలాంటి బెట్టింగ్ యాప్లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# టిపిసిసి ఎస్సి విభాగం చైర్మన్ గా మోహన్ ను నియమించాలి



- **ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత వేల్పుల మురళి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

టిపిసిసి ఎస్సి విభాగం చైర్మన్ గా హెచ్ ఆర్ మోహన్ ను నియమించాలని ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ నాయకులు దళిత రత్న అవార్డు గ్రహీత వేల్పుల మురళి కోరారు. ఖమ్మంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వేల్పుల మురళి మాట్లాడుతూ... రాష్ట్ర మొత్తం విస్తృతంగా తిరిగి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగంలో చురుకైన పాత్ర పోషిస్తూ.. అనేక పోరాటాలు, ఉద్యమాలు చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో తన వంతు పాత్ర పోషించారని, అదేవిధంగా దళితులను ఐక్యంగా ఉంచడంలో ముందుంటున్న హెచ్ఆర్ మోహన్ ను తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ గా నియమించాలని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కు వారు విజ్ఞప్తి చేశారు. ప్రజల్లో ఆదరణ ఉన్న ఇలాంటి నాయకుడిని గుర్తించి దళితులకు, పార్టీకి అండగా ఉంటూ పార్టీని మరింత బలోపేతం చేయటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, సమస్య ఉంటే వెంటనే స్పందించి పార్టీ దృష్టికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో హెచ్ఆర్ మోహన్ మించిన నాయకుడు లేడని వారు అభిప్రాయబడ్డారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# ఉప్పల్ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

**ఉప్పల్,ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ డివిజన్ విజయపురి కాలనీ, న్యూ విజయపురి కాలనీలో రూ.కోటి 50 లక్షల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఉప్పల్ డివిజన్‌ను సమస్యలు లేని ప్రాంతంగా, ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో ఎలాంటి వెనుకడుగు వేయబోమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ వెన్నల గౌడ్ రాములు, శ్రీపతి నరేందర్ రెడ్డి, మాధవరెడ్డి, నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, మధు, జంగారెడ్డి, లక్ష్మణ్, రాజేందర్, తుమ్మల దేవి రెడ్డి, భీమ్ సేన్, మోహన్ నాయక్, సల్ల ప్రభాకర్ రెడ్డి, ఈగ అంజయ్య, సుదర్శన్, బొడిగ మల్లేష్, ఉమారాణి, రాణి, శివయ్య, గర్దాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలు కోసం ఇళ్ల స్థలాలు పరిశీలించిన.!

- **సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి .**

**సత్తుపల్లి, ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**

తల్లాడ మండలం, పినపాక గ్రామంలో భూమిలేని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు అందించాలి అని సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ తో కలిసి స్థలం పరిశీలించారు. అలాగే సత్తుపల్లి మండలం, రేజర్ల గ్రామంలో పాత ఎన్టీఆర్ కాలువను పూడ్చిన స్థలంను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, సీనియర్ నాయకులు గుర్రం శ్రీను, యూత్ కాంగ్రెస్ కిరణ్, పినపాక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.




# వాటర్ వర్క్స్ జిఎంతో సమీక్ష సమావేశం

**చిలకనగర్, ఆగస్టు 20 (తెలంగాణ ముచ్చట్లు)**

చిలకనగర్ డివిజన్‌లోని సీవరేజ్, వాటర్ పైప్‌లైన్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, వాటర్ వర్క్స్ జిఎం సంతోష్ కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ డివిజన్‌లో సాంక్షన్ అయిన సీవరేజ్, వాటర్ పైప్‌లైన్ పనులను కాంట్రాక్టర్లు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చిలకనగర్ హనుమాన్ ఆలయం వెనుకభాగం, చిలకనగర్ చౌరస్తా, కేపాల్ కట్ల దవాఖాన గల్లీ, మల్లికార్జున్ నగర్,



శివాలయం వెనుక ఇమామ్ గల్లీ, బీరప్ప గడ్డ రామాలయం ఎదురుగా, శ్రీనగర్ కాలనీ, బాలాజీ ఎంక్లేవ్, రాఘవేంద్ర నగర్ కాలనీల్లో కొత్త ప్రతిపాదనలకు నిధులు మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని జిఎంను కోరారు.వర్షాకాలం నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాల్లో స్టిల్ట్ గ్రామర్ మిషన్ వినియోగించి మాన్‌హోల్స్‌ను శుభ్రపరచాలని, అవసరమున్న చోట్ల సూపర్ సక్కర్ మిషన్ వినియోగించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలలో వనమహోత్సవం

**మీర్పేట్,ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గంలోని మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలో వనమహోత్సవం కార్యక్రమం భాగంగా తిరుమలనగర్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో మొక్కల పంపిణీ, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ వనమహోత్సవం కార్యక్రమం ద్వారా చెట్లు నాటడం వల్ల పచ్చదనం పెరిగి పర్యావరణ సమతుల్యత సాధించవచ్చని తెలిపారు. చెట్ల ద్వారానే మానవాళికి ఆరోగ్యం, ఆనందం, మనోల్లాసం లభిస్తుందని గుర్తు



చేశారు.

తిరుమలనగర్ కాలనీ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, కార్యదర్శి అమరేందర్ బాబు, మురళీ కృష్ణ, శేఖర్, శేషు బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చైర్మన్ సంతోష, ఉద్యాన శాఖ అధికారి అశోక్ గౌడ్, సర్వోత్తమ రెడ్డి, నరేశ్, శేఖర్ గౌడ్, దండెం నరేందర్‌తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.



# సిపిఐ మహాసభకు తరలి వెళ్లిన మల్కాజ్‌గిరి నాయకులు

**మల్కాజ్ గిరి, ఆగస్టు 20 (తెలంగాణ ముచ్చట్లు)**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ షాపూర్‌నగర్ మహారాజా ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో భాగంగా నిర్వహించిన రెడ్ ఫ్లాగ్ మార్చ్ లో మల్కాజ్గిరి మండల సిపిఐ నాయకులు భారీగా తరలివచ్చారు.

ఈ ఫ్లాగ్ మార్చ్‌లో జిల్లా కౌన్సిల్ సభ్యుడు సిహెచ్ దశరథ్, మండల కార్యదర్శి టి.యాదయ్య, సహాయ కార్యదర్శులు కాసర్ల నాగరాజు, కె.అశోక్, సీనియర్ నాయకుడు పి.సత్యనారాయణ, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బి.యాదగిరి, జే.రాములు, బి.లింగం, ఎస్.కే.అజీజ్, కె.ప్రభాకర్, ఎస్.యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.ఎర్రజెండాలు పట్టుకొని నినాదాలతో ఊరేగిన సిపిఐ కార్యకర్తలు పార్టీ బలాన్ని ప్రదర్శించారు. మొత్తం 25 మంది కార్యకర్తలు ఈ మార్చ్‌లో పాల్గొనగా, మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన నాయకులతో కలసి సమావేశమయ్యారు.

# శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంలో షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

**కాప్రా,ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**

కాప్రాలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఫాబ్రికేటెడ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన ధర్మకర్తల మండలి మూడు నెలల వ్యవధిలోనే ఆలయ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఆలయంలో నీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.1,50,000 వ్యయంతో పవర్ బోరు ఏర్పాటు చేసినట్లు, విద్యుత్ వయరింగ్ పనులు పూర్తి చేసి దీపాల వెలుగులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో షెడ్ నిర్మాణం పూర్తయిన తరువాత బ్రహ్మోత్సవాలు, ప్రత్యేక ఉత్సవాలు, ధార్మిక కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరగడంతో పాటు భక్తులకు మరింత సౌకర్యం కలుగుతుందని వివరించారు.

శంకుస్థాపన కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు పొట్టు బాబురావు, పడమటి మల్లా రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, ఉప్పల వినోద్ కుమార్, జి.సత్యనారాయణను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, ఆలయ కార్యనిర్వాహణాధికారి కృష్ణమాచార్యులు, మాజీ కార్పొరేటర్ ధన్ పాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# పటేల్ కుంటలో గుర్రపుడెక్క తొలగింపు పనులు ప్రారంభం

**నాచారం,ఆగస్టు 20(తెలంగాణ ముచ్చట్లు):**

ఉప్పల్ నియోజకవర్గ నాచారం డివిజన్‌లోని పటేల్ కుంట చెరువులో గుర్రపుడెక్క తొలగింపు పనులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఎఫ్‌టీసీ యంత్రం ద్వారా గుర్రపుడెక్క తొలగించే కార్యక్రమాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.

పనులు వేగంగా కొనసాగుతున్నాయని, త్వరలోనే చెరువు పూర్తిగా గుర్రపుడెక్కల నుంచి స్వచ్ఛంగా మారుతుందని కార్పొరేటర్ తెలిపారు. హెచ్ఎంటి చెరువులోకి గుర్రపుడెక్క రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, దోమలు పెరగకుండా నిరోధక చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

పటేల్ కుంట చెరువు, హెచ్ఎంటి నగర్ పెద్ద చెరువును హైడ్రా యంత్రాల ద్వారా త్వరలోనే సుందరీకరించనున్నట్లు కార్పొరేటర్ వెల్లడించారు. ప్రజలు ఈ చెరువుల అభివృద్ధి పనుల వల్ల ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఆస్వాదించగలరని చెప్పారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి, ఏఈ రమేష్, సూపర్వైజర్ నరసింహ, బిఆర్ఎస్ నాయకులు సాయిజన్ శేఖర్, కట్ట బుచ్చన్నగౌడ్, రామచందర్, యూసుఫ్, బొడ్డు శివరాజు గౌడ్, బిక్షపతి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారంలో ర్యాలీ

**నాచారం,ఆగస్టు20(తెలంగాణ ముచ్చట్లు):**

ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకొని నాచారం ఎర్రకుంటలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కాప్రా సర్కిల్ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీని సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ 1897 ఆగస్టు 20న బేగంపేటలో బ్రిటిష్ వైద్యుడు సర్ రోనాల్డ్ రాస్ తన పరిశోధనల ద్వారా మలేరియా వ్యాధి దోమల ద్వారా మనుషులకు వ్యాపిస్తుందని ప్రపంచానికి తెలియజేశారని తెలిపారు. ఈ పరిశోధనకు ఆయన నోబెల్ బహుమతి అందుకున్నారని, ఆ రోజును గుర్తు చేసుకుంటూ ప్రతి ఏడాది ఆగస్టు 20ను ప్రపంచ దోమల దినోత్సవంగా జరుపుకుంటారని వివరించారు.




ఏఈ రమేష్ ఆధ్వర్యంలో ఎంటమాలజీ, శానిటేషన్, దవాఖాన సిబ్బంది కలిసి ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు పెరగకుండా ఇంటి చుట్టుపక్కల చెత్త, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల పెరుగుదలను నిరోధించగల చర్యలను తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎంహెచ్ఓ మధుసూదన్ రావు, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఈఎఫ్ఏ నరసింహగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
గురువారం-21- ఆగస్టు 2025
వరంగల్


# ఎయిర్టెల్ యూజర్లకు షాకింగ్ న్యూస్

ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ తమ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. గతంలో బాగా ప్రాచుర్యం పొందిన రూ. 249 ప్రీపెయిడ్ ప్లాన్‌ను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఇవాళ అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తుందని ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్, వెబ్‌సైట్‌లో పేర్కొంది. ఈ ప్లాన్ కింద వినియోగదారులకు 28 రోజుల పాటు అన్‌లిమిటెడ్ కాల్స్ మరియు రోజుకు 1జీబీ డేటా లభించేది. తక్కువ డేటా అవసరం ఉన్న వినియోగదారులకు ఇది ఒక ఉత్తమ ఎంపికగా ఉండేది. ఈ నిర్ణయంతో ఎయిర్‌టెల్, ఇప్పటికే ఈ ప్లాన్‌ను రద్దు చేసిన జియో బాటలోనే పయనించినట్లు స్పష్టమవుతోంది. ఇటీవల జియో కూడా తమ వినియోగదారులకు అందిస్తున్న రూ. 249 ప్లాన్‌ను రద్దు చేసింది. ఇప్పుడు ఎయిర్‌టెల్ కూడా అదే నిర్ణయం తీసుకోవడంతో, రోజుకు 1జీబీ డేటా ప్లాన్‌ల లభ్యత తగ్గిపోయింది. ఈ పరిణామం టెలికాం రంగంలో ధరలు పెరగడానికి దారితీస్తుందని నిపుణులు భావిస్తున్నారు. జియో మరియు ఎయిర్‌టెల్ తర్వాత, వొడాఫోన్ ఐడియా కూడా ఈ ప్లాన్‌ను రద్దు చేసే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. రూ. 249 ప్లాన్ రద్దుతో రోజుకు 1జీబీ డేటా అవసరమున్న వినియోగదారులు ఇప్పుడు ఎక్కువ ధర చెల్లించి 1.5జీబీ లేదా 2జీబీ డేటా ప్లాన్‌లను ఎంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. ఈ నిర్ణయం సాధారణ ప్రజలపై అదనపు ఆర్థిక భారం మోపనుంది. టెలికాం కంపెనీల ఈ తరహా ఏకపక్ష నిర్ణయాలపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తక్కువ ధరలో రీఛార్జ్ ప్లాన్‌ల ఎంపికలు తగ్గిపోవడం వల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోందని, టెలికాం సంస్థలు తమ లాభాలను పెంచుకోవడానికి ఇటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



# తగ్గినా పసిడి ధరలు

ప్రపంచవ్యాప్తంగా బంగారం ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, పెట్టుబడిదారులు బంగారంపై పెట్టుబడులను తగ్గించడం ఇందుకు ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు.ఇటీవలే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన వాణిజ్య చర్చల అనంతరం ఎలాంటి ప్రతికూల పరిణామాలు లేకపోవడం కూడా ధరల స్థిరత్వానికి దారితీసింది. ఈ పరిణామాల నేపథ్యంలో, ఆగస్టు 19, సోమవారం నాడు బంగారం ధరలు తగ్గాయి. ఈ రోజు 24 క్యారట్ల బంగారం గ్రాము ధర రూ. 44 తగ్గింది. ప్రస్తుతం ఒక గ్రాము బంగారం ధర రూ. 10,075 కాగా, 100 గ్రాముల ధర రూ. 10,07,500గా ఉంది. అలాగే, 22 క్యారట్ల బంగారం గ్రాము ధర రూ. 9,235గా, 18 క్యారట్ల బంగారం గ్రాము ధర రూ. 7,556గా నమోదైంది. వివిధ భారతీయ నగరాల్లోనూ బంగారం ధరలు దాదాపుగా ఒకే విధంగా ఉన్నాయి. హైదరాబాద్, (%ఫ్లవసవతీaపaస%) విజయవాడ, చెన్నై, ముంబై, బెంగళూరు, కోల్‌కతా వంటి నగరాల్లో 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,00,750 వద్ద ఉంది. అదేవిధంగా, ఈ నగరాల్లో 22 క్యారట్ల 10 గ్రాముల ధర రూ. 92,350గా ట్రేడ్ అవుతోంది. ఢల్లీ మరియు అహ్మదాబాద్ నగరాల్లో మాత్రం ధరలు కొద్దిగా ఎక్కువగా ఉన్నాయి. ఢల్లీలో 10 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 1,00,900 కాగా, 22 క్యారట్ల ధర రూ. 92,500గా ఉంది. అహ్మదాబాద్‌లో 24 క్యారట్ల బంగారం ధర రూ. 1,00,800 మరియు 22 క్యారట్ల ధర రూ. 92,400గా నమోదైంది. రాబోయే పండుగ సీజన్ దృష్ట్యా, ఆర్థిక నిపుణులు బంగారం ధరలు మరింత తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ, పెట్టుబడిదారులు బంగారంపై పెట్టుబడులను తగ్గించడం వల్ల ధరలు తగ్గుతున్నాయి. అలాగే, అమెరికా మరియు రష్యా మధ్య జరిగిన వాణిజ్య చర్చల తర్వాత ఎలాంటి ప్రతికూల పరిస్థితులు తలెత్తకపోవడం కూడా ఒక కారణం.

# ఐటీఆర్ గడువు మళ్లీ పొడిగింపు?




ఆదాయపు పన్ను రిటర్నులు ఫైల్ చేసేందుకు గడువు సమీపిస్తోంది. ఇంకో 25 రోజులు మాత్రమే ఉంది. అయితే, ఇప్పటికీ కొన్ని ఎక్సెల్ యుటిలిటీలను విడుదల చేయలేదని, ఇప్పటి వరకు అందుబాటులోకి తెచ్చిన ఐటీఆర్ ఫారాలు, ఎక్సెల్ యుటిలిటీలు ఆలస్యం కావడం ట్యాక్స్ పేయర్లపై ఒత్తిడి పెంచుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మందిపు సంవత్సరం 202526కు సంబంధించి ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ చేసేందుకు ప్రభుత్వం ఐటీఆర్ గడువును పొడిగించనుందా? అంటే తప్పనిసరిగా చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. ట్యాక్స్ పేయర్లు గడువు పెంచాలని కోరుతున్నారు. ఐటీఆర్ గడువు దగ్గరపడుతున్న క్రమంలో ట్యాక్స్ పేయర్లు, ట్యాక్స్ ప్రొఫెషనల్స్‌లో ఆందోళన సైతం పెరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గుజరాత్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సహా చాలా మంది పన్ను నిపుణులు ఐటీఆర్ ఫైలింగ్ డెడ్‌లైన్ మరోసారి పొడిగించాలని డిమాండ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 15, 2025 వరకు ఉన్న గడువును పెంచాల్సిన అవసరం ఉందని నొక్కి చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ట్యాక్స్ పేయర్లు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు ఇచ్చిన గడువులోపు ఐటీ రిటర్నులు ఫైల్ చేయడం అనేది సాధ్యం కాదంటున్నారు.ఈ క్రమంలోనే సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ కి లేఖ రాసింది గుజరాత్ పారిశ్రామిక సంఘం జీసీసీఐ. ఐటీ రిటర్నుల గడువును మరోసారి పొడిగించాలని కోరింది. ఈసారి ట్యాక్స్ పేయర్లు, పన్ను నిపుణులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేసింది. ప్రధానంగా ఈ ఏడాది ఐటీఆర్ యుటిలిటీలు, ఫారాలను ఆలస్యంగా విడుదల చేయడమేనంటున్నారు. ఏప్రిల్ రెండో వారంలోపు రావాల్సిన ఐటీఆర్ యుటిలిటీలు, ఫారాలను ఏప్రిల్ చివరి నాటికి కొన్నింటిని మాత్రమే రిలీజ్ చేసింది. ఇప్పటికీ చాలా ఫారాలు పెండిరగ్‌లో ఉన్నాయి. ఐటీఆర్ 5 యుటిలిటీ ఆగస్టు 8, 2025 తేదీన విడుదల చేశారు. దీంతో ఐటీఆర్ దాఖలు చేసేందుకు సిద్ధమయ్యేందుకు తక్కువ సమయం ఇచ్చినట్లయింది. ఇక సిస్టమ్ ఎర్రర్స్, లాగిన్ ఫెయిల్యూర్స్, టైమ్ ఔట్స్ వంటివి ఐటీఆర్ అప్లోడ్ చేస్తున్న సమయంలో ఎదురవుతున్న సమస్యలుగా జీసీసీఐ సూచించింది. అలాగే ట్యాక్స్ పోర్టల్‌లో ఆడిట్ రిపోర్ట్స్ సైతం ఉండడం లేదని తెలిపింది. అలాగే ఫారం 26 ఏఎస్, ఏఐఎస్, టీఐఎస్ వంటి వాటిల్లోని వివరాల్లో తేడాలు ఉండడమూ ఇబ్బందులు కలిగిస్తున్నట్లు తెలిపింది. ఆగస్టు నుంచి నవంబర్ వరకు పలు పండగలు వస్తున్నాయి. ఇది ట్యాక్స్ ప్రొఫెషనల్స్ పనిపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సెప్టెంబర్ 15లోపు ఐటీ రిటర్నుల ఫైలింగ్ పూర్తి కాదని, మరింత సమయం ఇవ్వాలని కోరుతున్నారు.

# లాభాల బాటలో దేశీయ సూచీలు

గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్త నెమ్మదించడం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు గత వారం భారీ నష్టాలను చవిచూసిన దేశీయ సూచీలు ఈ వారంలో మాత్రం లాభాల జోష్‌లో సాగుతున్నాయి. జీఎస్టీలో సంస్కరణలు, భారత్‌పై ఆంక్షల విషయంలో డొనాల్డ్ ట్రంప్ కాస్త నెమ్మదించడం, ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగింపు విషయంలో గుడ్ న్యూస్ వచ్చే అవకాశం ఉందన్న వార్తలు వస్తుండడంతో మదుపర్లు కొనుగోళ్లకు మొగ్గుచూపారు. అంతర్జాతీయంగా సానుకూలాంశాలు కూడా కలిసి రావడంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో లాభాలను ఆర్జించాయి. సోమవారం ముగింపు (81, 273)తో పోల్చుకుంటే మంగళవారం ఉదయం స్వల్ప లాభాలతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభాల్లోనే కదలాడిరది. ఒక దశలో దాదాపు 500 పాయింట్లు లాభపడి 81,755 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరుకుంది. చివరకు సెన్సెక్స్ 370 పాయింట్ల లాభంతో 81, 644 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడిరది. చివరకు 103 పాయింట్ల లాభంతో 24, 980 వద్ద స్థిరపడిరది. సెన్సెక్స్‌లో మదర్సన్, ఐఐఎఫ్ఎల్, పేటీఎమ్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్, బంధన్ బ్యాంక్ షేర్లు లాభాలను ఆర్జించాయి. భారత్ డైనమిక్స్, కల్యాణ్ జువెల్లర్స్, సోలార్ ఇండస్ట్రీస్, క్యామ్స్, రెడ్డీస్ ల్యాబ్స్ షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 551 పాయింట్లు లాభపడిరది. బ్యాంక్ నిఫ్టీ 130 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.95గా ఉంది.





# ఎయిర్ ఇండియాకు ఎస్ఏఎఫ్ ఒప్పందం కుదుర్చుకున్న ఐఓసీ

వినియోగించిన వంట నూనెతో 'సుస్థిర విమాన ఇంధనం (ఎస్ఏఎఫ్)'ను ఉత్పత్తి చేసేందుకు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) సిద్ధమవుతోంది.ఈ ఇంధనాన్ని ఎయిర్ ఇండియాకు సరఫరా చేసేందుకు రెండు సంస్థలూ ఒక అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. విమానయాన రంగంలో పర్యావరణ అనుకూల భవిష్యత్తు వైపు ఇది ఒక ముఖ్యమైన అడుగు అని రెండు సంస్థలూ మంగళవారం వెల్లడిరచాయి. ఈ మేరకు ఐఓసీ ఛైర్మన్ ఎ.ఎస్.సాహ్నీ, ఎయిర్ ఇండియా సీఈఓ కాంప్‌బెల్ విల్సన్ సమక్షంలో ఇరు సంస్థలు ప్రతినిధులు ఒప్పందంపై సంతకాలు చేశారు. ఐఓసీ తన పానిపట్ రిఫైనరీలో ఈ ఏడాది డిసెంబరు నుంచి వాడిన వంట నూనె నుంచి సస్టైనబుల్ ఏవియేషన్ ఫ్యూయల్ (ఎస్ఏఎఫ్) ఉత్పత్తి ప్రారంభించాలనే ప్రణాళికల్లో ఉందని ఈ సందర్భంగా సాహ్నీ తెలిపారు. ఈ రిఫైనరీ ఏటా 35,000 టన్నుల హరిత ఇంధనాన్ని




ఉత్పత్తి చేయనుంది. ఇందుకోసం హోటళ్లు, రెస్టారెంట్ల నుంచి వాడిన వంట నూనెను ఐఓసీ సేకరించనుంది. విమాన రవాణాలో కాలుష్యాన్ని ఎస్ఏఎఫ్ తగ్గిస్తుంది. దీన్ని సంప్రదాయ ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్)లో 50 శాతం వరకూ కలపొచ్చు. 2027 నుంచి అంతర్జాతీయ విమానయాన సంస్థలకు విక్రయించే ఏటీఎఫ్‌లో 1 శాతం ఎస్ఏఎఫ్‌ను కలపాలనే నిబంధనను భారత్ తీసుకొచ్చింది. విల్సన్ మాట్లాడుతూ.. 2050 నాటికి సున్నా శాతం కర్బన రహితం కావాలనే ఐఏటీఏ (ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్) లక్ష్యానికి మద్దతు ఇచ్చేందుకు ఈ ఒప్పందం తోడ్పడుతుందని పేర్కొన్నారు.



# భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం ఉండదు

భారత దీర్ఘకాలిక వృద్ధిపై అమెరికా టారిఫ్‌ల ప్రభావం ఉండకపోవచ్చని ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్, అభిప్రాయపడిరది. ఆర్థిక సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి పెడుతుండటం, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తుండటం ఇందుకు కారణమని విశ్లేషించింది. 'విదేశీ వాణిజ్యంపై భారత ఆర్థిక వ్యవస్థ పరిమితంగానే ఆధారపడుతోంది. జీడీపీ వృద్ధిలో ఎగుమతుల వాటా కేవలం 15 శాతమే కాగా... దేశీయ గిరాకీనే 85 శాతం వరకు ప్రభావం చూపుతోంది. అందుకే టారిఫ్‌ల ప్రభావం భారత్‌పై పెద్దగా ఉండబోద'ని ఎస్ అండ్ పీ ఆసియా పసిఫిక్ ఆర్థికవేత్త విస్తృత్ రాణా విశ్లేషించారు. అమెరికా విధించే 50 శాతం అధిక టారిఫ్‌లు భారత్ నుంచి ఎగుమతి అయ్యే అన్ని వస్తువులకూ వర్తించబోదనే విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలని అన్నారు. 'భారత ఆర్థిక వ్యవస్థపై టారిఫ్‌ల ప్రభావాన్ని పరిమితం చేసేందుకు పలు అంశాలు దోహదం చేస్తాయి. స్వల్పకాలంలో కొంత ప్రభావమైతే ఉండొచ్చు. మౌలిక రంగంపై అధిక కేటాయింపులు, వ్యాపార అనుకూల పరిస్థితులు లాంటివి మధ్యకాలంలో దేశ వృద్ధి పథాన్ని నిర్దేశిస్తాయ'ని ఆయన వివరించారు. దీర్ఘకాలిక అంచనా ఆధారంగానే రేటింగ్స్‌ను నిర్ణయిస్తామని.. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ లాంటి రంగాలకు మినహాయింపు ఉంటుందని విశ్లేషించారు. 'భారత్ మొత్తం ఎగుమతుల్లో అమెరికా వాటా కేవలం ఒక్క శాతమే. అందువల్ల టారిఫ్‌లు అధికంగా ఉన్నా.. భారత దీర్ఘకాలిక వృద్ధి అవకాశాలపై ఎటువంటి ప్రభావం ఉండద'ని ఆయన వివరించారు. జీఎస్టీ విధానంలో శ్లాబుల సంఖ్యను రెండిరటికి తగ్గించాలనే ప్రతిపాదన వల్ల పన్ను రేట్లు దిగివస్తాయని.. దీర్ఘకాలంలో ఆదాయాలు పెరిగేందుకు తోడ్పడుతుందని అభిప్రాయపడ్డారు.

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# రష్యా మీద ఒత్తిడి పెంచడానికే భారత్‌పై అదనపు సుంకాలు



భారత్ పై విధించిన అదనపు సుంకాలపై యూఎస్ ప్రభుత్వం కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మీద ఒత్తిడి పెంచడానికి భారత్ పై అదనపు టారిఫ్‌లు విధించామని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలినా లివేట్ పేర్కొంది. రష్యాఉక్రెయిన్ దేశాల మధ్య యుద్ధం త్వరగా ముగియాలని ప్రజల నుంచి యూఎస్ పై ఒత్తిడి పెరుగుతోందని, ఈక్రమంలోరష్యామీదఒత్తిడి పెంచేందుకు మరో ప్రత్యామ్నాయం లేదని ఆమె ఓ ప్రకటనలో వెల్లడిరచింది.'రష్యాఉక్రెయిన్ దేశాల మధ్య ఏండ్ల తరబడి సాగుతున్న యుద్ధానికి ముగింపు పలకాలని..ప్రజల నుంచి యూఎస్ ప్రెసిడెంట్ పై ఒత్తిడి పెరుగుతోందని, దీంతో ఇండియాతో పాటు పలు దేశాలపై సుంకాలు విధించాం. యుద్ధ విరమణకు కోసం, మరో నెలరోజుల్లో శాంతి చర్చల కోసం వేచి చూస్తామని' అని అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ..భారత్ ఆ దేశానికి ఆర్థికంగా సహకారం అందిస్తుందని ట్రంప్ ఆరోపించిన విషయం తెలిసిందే. దీంతో యూఎస్‌కు వచ్చే భారత్ దిగుమతులపై 50శాతం టారిఫ్‌లు విధించారు. ఇటీవల అలాస్కాలో వేదికగా పుతిన్‌ట్రంప్ భేటీ జరిగిన విషయం తెలిసిందే.ఈ సమాశంలో యుద్ధ ముగింపు సంబంధించి ఏకాభిప్రాయం కుదరలేదు.

# 6వేలపైగా యూఎస్ వీసాలు రద్దు




సుమారు 6,000కు పైగా విద్యార్థుల వీసాలను అమెరికా విదేశాంగశాఖ రద్దు చేసినట్లు సీనియర్ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. వలసచట్టం అమలు జాతీయ భద్రతా ఇబ్బందులను తగ్గించడం వంటి ప్రయత్నాల్లో భాగంగా వీసా రద్దు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద సంబంధిత కార్యకలాపాలు సహా అమెరికా చట్టాలను ఉల్లంఘించడం, ఎక్కువకాలం దేశంలో ఉండటం వంటి కారణాలతో ఈ వీసాలను తిరస్కరించినట్లు సమాచారం.''ఫాక్స్ న్యూస్ కథనం ప్రకారం.. స్టేట్ డిపార్ట్‌మెంట్ 6,000 కంటే ఎక్కువ మంది విద్యార్థుల వీసాలను రద్దు చేసిందని ఫాక్స్ న్యూస్ కథనాన్ని మేము ధృవీకరించాము. వాటిలో అధిక భాగం దాడి, దోపిడీ, మద్యం లేదా మాదకద్రవ్యాలను వినియోగించి వాహనాలు నడపడం (డియుఐ), ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటివి ఉన్నాయి'' అని ఆ అధికారి చెప్పారు. మొత్తం రద్దైన వీసాల్లో మూడిరట రెండొంతులు నేరాలకు సంబంధించినవని అన్నారు. ఆ 6,000 వీసాల్లో సుమారు 4,000 సందర్శకుల చట్టాన్ని ఉల్లంఘించాయని ఆ అధికారి తెలిపారు. ఉగ్రవాదం మరియు భద్రతా కారణాలకు సంబంధించిన ఇమ్మిగ్రేషన్ మరియు జాతీయ భద్రతా చట్టంలోని విభాగాన్ని ఉటంకిస్తూ.. స్వల్ప సంఖ్య అయినప్పటికీ గణనీయంగా 200 నుండి 300 మధ్య వీసాలు ఐఎన్ఎ 3బి కింద రద్దు చేసినట్లు తెలిపారు. వీసాలు రద్దు చేయబడిన విద్యార్థులు ఏ దేశాలకు చెందినవారు, వారు ఇప్పటికీ అమెరికాలోనే ఉన్నారా అన్న వివరాలను ఆ అధికారి వెల్లడిరచలేదు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

ఆఫ్ఘనిస్తాన్‌లో శరణార్థులను తీసుకెళ్తున్న బస్సు, మోటార్ సైకిల్‌ను ఢీకొన్న ప్రమాదంలో 17 మంది పిల్లలు సహా 71మంది మరణించారు. బస్సు మొదట మోటార్ సైకిల్‌ను ఢీకొట్టి, ఆపై ఇంధనం తీసుకెళ్తున్న ట్రక్కును ఢీకొట్టడంతో మంటలు చెలరేగాయి. దీంతో మంటల్లో చిక్కుకొని 71మంది మరణించారని అధికారులు పేర్కొన్నారు. అల్ జజీరా వార్తా నివేదిక ప్రకారం బస్సు అతి వేగం, నిర్లక్ష్యం కారణంగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. కాబూల్‌కు వెళ్లే బస్సు మార్గంలో ఇటీవల ఇరాన్ నుండి బహిష్కరించబడిన శరణార్థులు ఉన్నారని ప్రావిన్షియల్ అధికారి మొహమ్మద్ యూసుఫ్ సయీది తెలిపారు. మృతుల్లో ట్రక్కులో ఉన్న ఇద్దరు, మోటార్ సైకిల్ పై ఉన్న మరో ఇద్దరు ఉన్నారు.

# మెటాకు బ్రెజిల్ ప్రభుత్వం కీలక ఆదేశం

లైంగిక అసభ్యకరమైన వ్యాఖ్యలతో కూడిన చాట్‌బాట్‌లను తొలగించాలని బ్రెజిల్ ప్రభుత్వం మెటాను కోరినట్లు అటార్నీ జనరల్ కార్యాలయం (ఎజియు) తెలిపింది. చిన్నారుల భాష మరియు రూపాన్ని కలిగి ఉన్న ప్రొఫైల్‌లను అనుకరించే మరియు లైంగికంగా అసభ్యకరమైన సంభాషణల్లో పాల్గొనేందుకు అనుమతించే ఎఐ రోబోట్‌లను మెటా వెంటనే తొలగించాలని బ్రెజిల్ ప్రభుత్వం కోరినట్లు ఎజియు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొంది.ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మరియు వాట్సప్‌ల వంటి మెటా ప్లాట్‌ఫామ్‌ల వినియోగదారులు కంపెనీ జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, (ఎఐ) స్టూడియోను వినియోగించి ఇటువంటి బాట్‌లను సృష్టించే అవకాశం ఉంది. ఇటువంటి బాట్‌ల విస్తరణను గతవారం మెటాకు పంపిన నోటీసులో ఖండిరచింది. ఇవి పిల్లల్లో శృంగారాన్ని ప్రోత్సహిస్తున్నాయని పేర్కొంది. మైనర్లుగా నటిస్తున్న బాట్‌లతో లైంగిక సంభాషణలకు సంబంధించిన పలు ఉదాహరణలను నోటీసులో ప్రస్తావించింది.

# ఆకలితో మరో ఐదుగురు మృతి

ఇజ్రాయిల్ దాడులకు వేలాదిమంది చనిపోతుంటే, ఆకలికి తట్టుకోలేక వందలాది మంది కన్నుమూస్తున్నారు. గాజాలో తీవ్రమైన ఆకలి బాధలు తట్టుకోలేక గత 24గంటల్లో ఐదుగురు మరణించారు. దీంతో ఇప్పటివరకు ఆకలి మంటలకు 263 మంది బలయ్యారని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వశాఖ తెలిపింది. వీరిలో 113మంది చిన్నారులే వున్నారు. గాజాకు ఆహారం, తాగునీరు, ఇతరత్రా మానవతా సహాయాన్ని అందనివ్వకుండా ఇజ్రాయిల్ మే నెల నుంచే ఆంక్షలు విధించింది. దీంతో గాజాలోని ప్రజలు తిండిలేక అల్లాడుతున్నారు. తాగడానికి నీరులేక డీ హైడ్రేషన్‌కు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో చిన్నారులు చర్మాన్ని కప్పుకున్న ఎముకలా గూడుల్లా, అస్థిపంజరాల్లా వుంటున్నారు. అందుకే చిన్నారులు పిట్టల్లా రాలిపోతున్నారు. మరోవైపు గత 24గంటల్లో ఇజ్రాయిల్ దాడుల్లో 60మంది చనిపోయారు. 344మంది గాయపడ్డారు. దాడులకు గురై పెద్ద సంఖ్యలో బాధితులు శిథిలాల కింద, రోడ్లపై పడి వున్నారని, అంబులెన్సులు, పౌర రక్షణ దళాలు కూడా అక్కడకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయని గాజా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. ఇప్పటివరకు గాజామృతుల సంఖ్య 62వేలు దాటింది. గాయపడినవారి సంఖ్య 1,56,230 దాటింది. ఆహారం కోసం వచ్చి ఆదివారం ఆహార కేంద్రాల వద్ద దాడులకు గురై మరణించిన వారి సంఖ్య 27గా వుందని ఆస్పత్రి రికార్డులు పేర్కొంటున్నాయి. ఇజ్రాయిల్ ఉద్దేశపూర్వకంగానే గాజా ప్రజలను ఆకలి చావులకు గురి చేస్తోందని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ విమర్శిం చింది. ఇదిలాగే కొనసాగితే గాజాలో దుర్భిక్షం తీవ్రస్థాయిలో నెలకొంటుందని హెచ్చరించింది. పాలస్తీనా ప్రజల ఆరోగ్యాన్ని, వారి సంక్షేమాన్ని, సామాజిక కూర్పును ఒక పద్ధతి ప్రకారం ఇజ్రాయిల్ ధ్వంసం చేస్తోందని అమ్నెస్టీ విమర్శించింది. ఈ మేరకు ఒక నివేదిక విడుదల చేసింది. సుదీర్ఘకాలంగా సాగుతున్న ఈ యుద్ధంతో తాము అలసిపోయామని గాజా ప్రజలు వాపోతున్నారు. ఈ యుద్ధంతో, దాడుల భయంతో అక్కడకు ఇక్కడకు వెళ్లలేక విసిగివేసారిపోయామని మహ్మద్‌అబూ అల్తా చెప్పారు. ఈ తరుణంలో ఐక్యరాజ్య సమితి తమకు బాసటగా వుండాలని వారు కోరుతున్నారు.

# హిమాచల్ ప్రదేశ్‌లో వరుస భూకంపాలు

**హిమాచల్‌ప్రదేశ్:** హిమాచల్ ప్రదేశ్‌లో వరుస భూకంపాలు హడలెత్తించాయి. రాష్ట్రంలోని చంబ జిల్లాలో తెల్లవారుజామున 03:27 గంటలకు 3.3 తీవ్రతతో మొదటి భూకంపం సంభవించింది. అదే జిల్లాలో గంట తరువాత (4:39 గంటలకు) 4.0 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. దీంతో ప్రజలు భయందోళనలకు గురైయ్యారు. మరోవైపు హిమాచల్ ప్రదేశ్ అంతటా రుతుపవనాలు పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించాయి. భారీ వర్షాలు కారణంగా జూన్ 20 నుండి మొత్తం మరణాల సంఖ్య 276కు పెరిగిందని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ మంగళవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో తెలిపింది. ప్రాణనష్టంతో పాటు వంతెనలు కొట్టుకుపోవడం, ఇళ్ళు, పశువుల కొట్టాలు, వ్యవసాయ భూములు మరియు పంటలు, స్మశాన వాటికలకు విస్తృత నష్టం వాటిల్లిందని నివేదికలో పేర్కొన్నారు. మొత్తం 1,104 ఇళ్లు పూర్తిగా దెబ్బతినగా, 37 దుకాణాలు, కర్మాగారాలు ధ్వంసమయ్యాయని పేర్కొన్నారు.

# ఆశారాం బాపూకు బెయిల్ పొడిగింపు



**గాంధీనగర్:** స్వయంప్రకటిత దేవుడు ఆశారాం బాపూకు మంజూరు చేసిన తాత్కాలిక బెయిల్‌ను గుజరాత్ హైకోర్టు మంగళవారం సెప్టెంబర్ 3 వరకు పొడిగించింది. ఆగస్ట్ 21న ముగియనున్న తాత్కాలిక బెయిల్‌ను సెప్టెంబర్ 3 వరకు పొడిగిస్తూ జస్టిస్ ఇలేష్ వోరా, జస్టిస్ పి.ఎం.రావల్‌లతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పునిచ్చింది. ఆ తర్వాత కేసును విచారించనున్నట్లు ప్రకటించింది.మరో అత్యాచార కేసులో ఆశారం దాఖలు చేసిన మధ్యంతర బెయిల్ పిటిషన్‌ను రాజస్థాన్ హైకోర్టు ఆగస్ట్ 29న విచారించనుంది. కోర్టు ఆదేశాల మేరకు సోమవారం ఆశారం అహ్మదాబాద్‌లోని ఆస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించుకున్నట్లు సమాచారం. 2013 అత్యాచారం కేసులో దోషిగా తేలిన ఆశారాం బాపూకి గాంధీనగర్ కోర్టు జీవిత ఖైదు విధించిన సంగతి తెలిసిందే. వైద్యకారణాలతో ఆగస్ట్ 21 వరకు ఆశారాంకు మధ్యంతర బెయిల్‌ను పొడిగిస్తున్నట్లు గుజరాత్ కోర్టు గతంలో ఆదేశించింది. ఆరోగ్యం క్షీణిస్తున్నందున తాత్కాలిక బెయిల్ కోసం గుజరాత్ హైకోర్టును ఆశ్రయించవచ్చని జులై 30న సుప్రీం కోర్టు ఆదేశించింది.

# రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకే ఆ బిల్లు



న్యూఢిల్లీ: ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలను వాడి రాష్ట్ర ప్రభుత్వాలను కూల్చేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం సరికొత్త బిల్లు తీసుకొస్తోందని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు ఆరోపించారు. ఆ పార్టీ రాజ్యసభ ఎంపీ సాకేత్ గోఖలే మాట్లాడుతూ ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా రాష్ట్రాలను అస్థిర పర్చేందుకు సరికొత్త పన్నాగాలు పన్నుతున్నారన్నారు. ఈమేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ''ఓట్ల దొంగతనం బయటపడిన నాటినుంచి మోదీషా సరికొత్త ట్రిక్కుల కోసం చూస్తున్నారు. నేడు తీసుకొస్తున్న తాజా బిల్లు రాష్ట్ర ప్రభుత్వాలను నేరుగా కూల్చే అవకాశం సీబీఐ, ఈడీకి అప్పజెబుతుంది. కోర్టు తీర్పు వచ్చాకే ఓ వ్యక్తి నేరగాడిగా నిర్ధరణ అవుతుంది. అప్పటివరకు వారు నిందితులు మాత్రమే. కేవలం ఆరోపణల ఆధారంగానే మీరు ముఖ్యమంత్రులు, మంత్రులను తొలగించలేరు. కేంద్ర ఏజెన్సీలతో మోదీషా అరెస్టు చేయించినా వారు నేరస్థులు కాబోరు'' అని పేర్కొన్నారు. అదే పార్టీకి చెందిన లోక్‌సభ ఎంపీ మహువా మొయిత్రా ఎక్స్‌లో స్పందిస్తూ ఈ బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను బైపాస్ చేసుకొని వెళుతోందన్నారు. ''ప్రతిపక్షాల అనుమానాలు వాస్తవం అవుతున్నాయి. కేవలం 240 మంది ఎంపీలతోనే భాజపా రాజ్యాంగాన్ని మార్చేస్తోంది. కొత్త బిల్లు సమాఖ్య, న్యాయవ్యవస్థలను తప్పించుకొని వెళుతోంది. ఎన్నికైన ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులను ఈడీ, సీబీఐతో కేంద్ర ప్రభుత్వం టార్గెట్ చేసుకోవచ్చు. వారిపై నేరం రుజువు కాకపోయినా.. పదవుల నుంచి తప్పించవచ్చు'' అని మంగళవారం అర్ధరాత్రి చేసిన పోస్టులో పేర్కొన్నారు.

# రాష్ట్రాల బిల్లులను దీర్ఘకాలం నిలిపివేస్తే ఎలా?

న్యూఢిల్లీ: రాష్ట్ర శాసనసభలు ఆమోదించి పంపించిన బిల్లులను గవర్నర్లు సుదీర్ఘ కాలం పాటు నిలిపివేయడం వల్ల తలెత్తే అసాధారణ పరిస్థితులకు పరిష్కారం ఏమిటి? అటువంటి వివాదాలు తమ ముందుకు వస్తే న్యాయస్థానాలకు ఉండే ఐచ్ఛికాలు ఏమిటని కేంద్ర ప్రభుత్వం, అటార్నీ జనరల్‌ను సుప్రీంకోర్టు ప్రశ్నించింది. రాష్ట్రాల బిల్లులకు ఆమోదం తెలపడంలో గవర్నర్లతో పాటు తనకు సర్వోన్నత న్యాయస్థానం గడువును నిర్దేశించడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము అభిప్రాయాలను కోరిన అంశంలో రాజ్యాంగ ధర్మాసనం మంగళవారం విచారణ ప్రారంభించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ నేతృత్వంలోని ఈ ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ పి.ఎస్.నరసింహ, జస్టిస్ ఎ.ఎస్. చందూర్కర్ సభ్యులుగా ఉన్నారు. ప్రజా ప్రాధాన్యతతో ముడిపడిన న్యాయపరమైన అంశంపై అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటయ్యింది. తొలుత తమిళనాడు, కేరళ రాష్ట్రాల అభ్యంతరాల విచారణ యోగ్యతను పరిశీలిస్తామని ధర్మాసనం పేర్కొంది. ఈ సందర్భంగా కేరళ తరఫున సీనియర్ న్యాయవాది కె.కె.వేణుగోపాల్ వాదనలు వినిపిస్తూ... రాష్ట్ర అసెంబ్లీలు ఆమోదించి పంపించిన బిల్లులకు సాధ్యమైనంత త్వరగా గవర్నర్లు సమ్మతి తెలపాలని రాజ్యాంగ అధికరణ 200 సూచిస్తోందన్నారు. పంజాబ్, తమిళనాడు, తెలంగాణ కేసుల్లో ఇప్పటికే సుప్రీంకోర్టు ఈ విషయాన్ని పలుమార్లు వివరించిందని తెలిపారు. తమిళనాడు వర్సెస్ ఆ రాష్ట్ర గవర్నర్ వివాదంలో నిర్ణీత గడువును నిర్దేశించిందని పేర్కొన్నారు. ఇలాంటి అంశాలను దీర్ఘకాలం అపరిష్కృతంగా ఉంచడం తగదన్నారు. అధికరణం 143 ప్రకారం ఇదే వివాదంపై రాష్ట్రపతి మళ్లీ అభిప్రాయం కోరడం తగదన్నారు. కేంద్ర ప్రభుత్వమే సుప్రీంకోర్టును న్యాయ సలహా కోరాల్సిందని తెలిపారు. మంత్రి మండలి సూచనల మేరకే రాష్ట్రపతి నడుచుకుంటారు కనుక దీనిని రాష్ట్రపతి అభిప్రాయార్థనగా పరిగణించడం సరికాదన్నారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ... తీర్పును అదే న్యాయస్థానంలో ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా గానీ అప్పీలు చేయరాదని తెలిపారు. ఇది న్యాయవ్యవస్థ నైతిక నిష్ఠను నాశనం చేస్తుందన్నారు. రాష్ట్రపతి అభిప్రాయార్థన సమర్థనీయం కాదన్న ఒక్క తీర్పును చూపాలని సీజేఐ జస్టిస్ గవాయ్ కోరారు. తమ ధర్మాసనం అభిప్రాయం మాత్రమే వెల్లడిస్తుందని, అది తమిళనాడు కేసు తీర్పుపై ఎలాంటి ప్రభావం చూపదని జస్టిస్ పి.ఎస్.నరసింహ పేర్కొన్నారు.

# భారీ వర్షంలోనూ అద్భుత ల్యాండిరగ్..

**ముంబై:** భారీ వర్షాల కారణంగా మహారాష్ట్ర రాజధాని ముంబయి అతలాకుతలమైంది. దీని ప్రభావం విమానాల రాకపోకలపై పడిరది. ఈక్రమంలో భారీ వర్షంలో కూడా ఎయిరిండియా విమానాన్ని ఓ పైలట్ సురక్షితంగా ల్యాండ్ చేశారు. భారీ వర్షాల కారణంగా ముంబయిలోని పలు విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. మంగళవారం ముంబయి ఎయిర్‌పోర్టులో ఈదురుగాలులతో వర్షం కురిసింది. ఆ సమయంలో ఓ ఎయిరిండియా విమానం అక్కడ ల్యాండిరగ్‌కు సిద్ధమైంది. క్లిష్ట పరిస్థితులు ఉన్నప్పటికీ పైలట్ నీరజ్ సేథీ ఎలాంటి అలజడి లేకుండా విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేశారు. విమానంలోని ఓ ప్రయాణికుడు దీన్ని వీడియో తీసి సోషల్ మీడియా వేదికగా పైలట్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదికాస్త వైరల్‌గా మారడంతో.. నెటిజన్లు ఆ పైలట్‌పై ప్రశంసలు కురిపిస్తున్నారు. నీరజ్ సేథీ 'నిజమైన హీరో' అంటూ కామెంట్లు పెడుతున్నారు. రెండు రోజులుగా ముంబయిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో నగరంలోని రోడ్లన్నీ జలమయమయ్యాయి. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలను మూసివేశారు. 345 విమానాలు ఆలస్యంగా నడిచాయి. ఎనిమిది విమానాలను దారి మళ్లించారు. ఇక, బుధవారం ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది.

# నేరం చేస్తే ప్రధానికైనా ఉద్వాసనే!

**శ్రీనగర్:** తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్ర పాలిత ప్రాంత ముఖ్యమంత్రినిబీ రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు కొత్త బిల్లు అనుమతిస్తుందని వెల్లడిరచాయి. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెలరోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. తీవ్ర అభియోగాలు ఎదుర్కొంటున్న మంత్రుల్ని తొలగించడానికి రాజ్యాంగంలో ఇంతవరకు నిబంధనలు లేవని బిల్లు ముసాయిదా పేర్కొంటోంది. దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, తమిళనాడు మాజీ మంత్రి వి.సెంథిల్ బాలాజీలు గతంలో అరెస్టైనా తమ పదవులకు రాజీనామా చేయని విషయం తెలిసిందే. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల్ని అరెస్టు చేయించి, అస్థిరపరచడానికే కేంద్రం ఈ బిల్లును తీసుకువస్తోందని కాంగ్రెస్ మండిపడుతోంది. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో మొత్తం నాలుగు కొత్త బిల్లులను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తారన్న ఊహాగానాలు కూడా ఊపందుకున్నాయి. 130వ రాజ్యాంగ సవరణ బిల్లు-2025, కేంద్రపాలిత ప్రాంత ప్రభుత్వ (సవరణ) బిల్లు-2025, జమ్మూకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ (సవరణ) బిల్లు-2025, ఆన్‌లైన్ గేమింగ్ ప్రోత్సాహం.. నియంత్రణ బిల్లు-2025లను లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారని అభిజ్ఞవర్గాలు తెలిపాయి. కొన్ని బిల్లుల్ని సంయుక్త పార్లమెంటరీ సంఘాలకు నివేదించనున్నట్టు లోక్‌సభ ఎజెండా చెబుతోంది. కొత్తగా ప్రవేశపెట్టనున్న జమ్మూకశ్మీర్ బిల్లు ఆ ప్రాంతానికి రాష్ట్ర హోదా కల్పిస్తుందా అనే ఊహాగానాలకు ఊతమిచ్చింది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in